# ఈనాటి తెలుగోడు

PRGI-NO-APTEL/25/A2739

EENAATI TELUGODU.. Telugu Daily https://www.eenaatitelugodu.com

సంపుటి-1 సంచిక - 8 సోమవారం 6 అక్టోబర్ 2025 పేజీలు - 8 వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati









### వ్యవసాయ అనుబంధ రంగాలకు అనుసంధానంగా

# పూర్వోదయ

- సామూహిక పశువుల షెడ్ల నిర్వహణ బాధ్యత డ్వాక్రా సంఘాలకు..
- ఏపీలో ఫార్మర్ ప్రొడ్యూసర్స్ సంస్థలను ప్రోత్సహించాలి...
- పూర్వోదయ స్కీంను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి..
- వ్యవసాయ అనుబంధ రంగాలపై సిఎం సమీక్ష..

**అమరావతి, అక్టోబర్ 4:** కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పూర్వోదయ స్కీంను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పూర్వోదయ మిషన్ లో భాగంగా వ్యవసాయ అనుబంధం రంగాల్లో రూపొందించుకోవాల్సిన ప్రణాళికలపై సీఎం చంద్రబాబు శనివారం క్యాంప్ కార్యాలయంలో సమీక్షించారు. ఉద్యాన పంటలు, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ఆయా రంగాల్లో అభివృద్ధి సాధించడంతో పాటు.. వాటిపై ఆధారపడిన వారి జీవన ప్రమాణా లు మెరుగయ్యేలా చూడాలన్నారు. ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారా మార్కెట్ పరిధిని విస్తరించాలని.. అలాగే రాష్ట్రాభివృద్ధికి మరింతగా తోడ్పడేలా ఉద్యాన, మైక్రో ఇరిగేషన్, ఫిషరీస్, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రధాన పంటలతో పాటు... అంతర పంటలు వేయడం ద్వారా కూడా ఆదాయం రెట్టింపయ్యేలా చూడాల న్నారు. అలాగే జాతీయంగా అంతర్జా తీయంగా హై డిమాండ్ ఉన్న ఉత్పత్తులపై అధ్యయనం చేసి.. ఆ మేరకు ఎగుమతులకు అనుగుణంగా ఉత్పత్తి చేపట్టాలని సీఎంసూచించారు. భవిష్యత్తులో ఎలాంటి పంటలకు డిమాండ్ ఉంటుందో అంచనా వేసి... దానికి అనుగుణంగా ఆ పంటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. మన వాతావరణంలో ఏయే పంటలు పండుతాయో అధ్యయనం చేస్తే.. మన వాతావరణంలో పండించగలిగే అన్ని రకాల పంటలను పండించేలా రైతులకు అవగాహన కల్పించాలని సీఎం

మిగతా 2లో

## ఈవిఎంలపై అభ్యర్థుల

# కలర్ ఫోటోలు

- ఎన్ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో ఎన్నికల కమీషన్ మీట్..
- బిహార్‌లో 243 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు...
- ఛాత్‌పండుగ నిర్వహణలా ఓట్ల పండుగనుచేసుకోవాలి..
- ఈవీఎంలపై సీరియల్ నెంబర్ ఫాంట్ పెద్దగా వేస్తాం..
- ఒకటి లేదా రెండు విడతల్లో ఎన్నికలు పూర్తి...
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్..



**పాట్నా, అక్టోబర్ 5 :** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో ఎన్నికల కమిషన్ చురుకుగా సమావేశాలు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో రెండ్రోజుల పర్యటనలో భాగంగా శనివారం నాడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా.. ఆదివారం నాడు ఎన్ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో పాట్నాలో ఎన్నికల కమిషన్ సమావేశమైంది. అనంతరం ఎన్నికల సన్నద్ధతపై మీడియాకు వివరాలు తెలియజేసింది.ఆదాయం పన్ను శాఖ, పోలీసు శాఖ, ఇతర ఎన్ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలతో ఎన్నికల కమిషన్ ఆదివారం నాడు సమావేశమైంది. స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ పథకంపై సమీక్ష జరిపింది. అనంతరం చీఫ్ ఎలక్టోరల్ అధికారులు, రాష్ట్ర పోలీస్

మిగతా 2లో

## చంద్రబాబు పాలనలోనే జోరుగా మద్యం మాఫియా



2లో

మాజీ మంత్రివర్యులు శైలజానాథ్

## సిఎం, మంత్రులు గాడిదలు కాస్తున్నారా



2లో

మన్యం జిల్లా ఘటనపై ఎక్స్ వేదికగా మండిపడ్డ మాజీ సిఎం



### చంద్రబాబు చెప్పడంతోనే

# కల్తీ మద్యం కేసు మార్పు

- కల్తీమద్యం సూత్రధారులను కాపాడేందుకు భారీ స్కెచ్..
- సిఎం ఆదేశాలతోనే రాత్రికి రాత్రి కేసు మార్పు
- సొంత ఆదాయాలకోసం ప్రాణాలతో చెలగాటం
- ట్విట్టర్ వేదికగా స్పందించిన మాజీ సిఎం జగన్

**తాడేపల్లి, అక్టోబర్ 5 :** అన్నమయ్య జిల్లాలో కల్తీ మద్యం సిండికేట్ వ్యవహారంపై వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. కల్తీ మద్యం కేసులో అసలు సూత్రధారులను కాపాడేందుకు సీఎం చంద్రబాబు స్కెచ్ వేసి ఆయన ఆదేశాల మేరకు రాత్రికి రాత్రే కేసు మార్చేశారని ఆరోపించారు. టీడీపీ నేతల సొంత ఆదాయాలకోసం ఇలా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం న్యాయమేనా?' అని ప్రశ్నించారు. నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్గా తీర్చిదిద్దాలని చంద్రబాబు

మిగతా 2లో

## ఎలాన్‌మస్క్ పిలుపుతో నెట్‌ఫ్లిక్స్‌పై తీవ్ర ప్రభావం

15 బిలియన్ డాలర్ల విలువ తగ్గిన నెట్‌ఫ్లిక్స్



2లో

## దేశ పునర్ వైభవానికి హిందుత్వమే మూలాధారం




2లో

### తిరుమల తరహాలో

# దివ్యక్షేత్రంలా శ్రీశైలం

- శ్రీశైలం ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్
- 2వేల హెక్టార్ల అటవీభూమికై కేంద్రానికి విన్నపం
- దేవాలయ సమగ్ర అభివృద్ధిపై చంద్రబాబు సమీక్ష..
- రాష్ట్ర పర్యటనకు రానున్న ప్రధాని మోడీతో ఆలయ అభివృద్ధిపై చర్చించనున్న ముఖ్యమంత్రి

2లో



# తిరుమల తరహాలో దివ్య క్షేత్రంలా శ్రీశైలం



**అమరావతి, అక్టోబరు 5 :** శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానాన్ని సమగ్రమైన మాస్టర్ ప్లాన్ తో దివ్య క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవాదాయశాఖ అధికారులను ఆదేశించారు. ఏటా లక్షల సంఖ్యలో భక్తులు వస్తున్నందున వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించే ప్రణాళికలపై దేవాదాయ, అటవీశాఖ అధికారులతో సీఎం చర్చించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో శ్రీశైలం దేవాలయ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, దేవాదాయశాఖ, అటవీ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. జ్యోతిర్లింగం, శక్తి పీఠం రెండూ కలిగిన దివ్య క్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీశైలం ఆలయ సమగ్రాభివృద్ధి పై సీఎం చర్చించారు. తిరుమల తరహాలోనే శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేసేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఈ క్షేత్రానికి వస్తున్న నేపథ్యంలో రద్దీకి తగ్గట్టు వారికి సౌకర్యాలు కల్పించాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం 2 వేల హెక్టార్ల అటవీ భూమిని దేవాదాయశాఖకు కేటాయించేలా కేంద్ర అటవీ మంత్రిత్వశాఖకు విజ్ఞప్తి చేయాలని నిర్ణయించారు. అలాగే ఈ నెల 16 తేదీన ప్రధాని మోదీ శ్రీశైల మల్లిఖార్జున స్వామిని దర్శించు కొనేందుకు శ్రీశైలం రానున్న దృష్ట్యా ఆయనతో ఆలయ అభివృద్ధిపై చర్చించాలని సమీక్షలో నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైల క్షేత్రానికి జాతీయ రహదారులను సైతం అనుసంధానించేలా ప్రణాళికలు చేయాలని సీఎం సూచించారు. డోర్నాల, సుండిపెంట, ఈగలపెంట తదితర ప్రాంతాల సమీపంలో ఉన్న జాతీయ రహదారులను దేవాలయానికి కనెక్టు చేసేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆధ్యాత్మికంగా పర్యాటక ప్రాంతంగా, పర్యావరణ పరంగా శ్రీశైలాన్ని అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందిస్తూ భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతున్న కారణంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సత్వర చర్యలు అవసరమని అన్నారు.

ఇతర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న శబరిమల లాంటి దేవాలయాల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను అధ్యయనం చేసి శ్రీశైల క్షేత్రాన్ని అభివృద్ధి చేద్దామని డిప్యూటీ సీఎం ప్రతిపాదించారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా శ్రీశైలం అభివృద్ధిలిరాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలన్నీ అటవీ, గిరులపైనే ఉన్నాయని వారసత్వంగా వచ్చిన ఈ ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుమల తర్వాత అతిపెద్ద ఆలయంగా శ్రీశైలం అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా భక్తులకు విస్తృతమైన సౌకర్యాలను కల్పించాల్సి ఉందని అన్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో సరైన పార్కింగ్ సదుపాయాలు కూడా లేవని అన్నారు. భూమి అందుబాటులో లేకపోతే పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు సరైన సౌకర్యాలను కల్పించలేమని.. ఈ నేపథ్యంలో అధికారుల బృందం ఢిల్లీ వెళ్లి అటవీ మంత్రిత్వశాఖకు ఈ అంశాలను వివరించాలని సూచించారు. ఆయా ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతాలను కూడా రాష్ట్రప్రభుత్వం సంరక్షిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. పచ్చదనం పెంపు, అటవీ ప్రాంతాల అభివృద్ధిపై ఇప్పటికే కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సమాన స్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శ్రీశైలం పులుల అభయారణ్యంలో పులుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని దీనికి ఓ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం అటవీశాఖ అధికారులను ఆదేశించారు.

# సీఎం, మంత్రులు గాడిదలు కాస్తున్నారా..వైయస్ జగన్



**తాడేపల్లి, అక్టోబర్ 5 :** మన్యం జిల్లాలో పచ్చకామెర్లతో విద్యార్థినుల మృతిపై వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. చంద్రబాబూ.. పాలనలో మీ నిర్లక్ష్యం, మీ అలసత్వం కారణంగా ఇవాళ పేద విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు. అయినా మీకు కనికరం కూడా లేదు" అంటూ ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ నిలదీశారు." పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో ఆర్వోప్లాంటు పాడవడంతో కలుషిత నీరు తాగడం మూలాన, పచ్చకామెర్లు సోకి 4 రోజుల వ్యవధిలోనే ఇద్దరు బాలికలు ప్రాణాలు కోల్పోయారు. మరెంతో మంది తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. రాష్ట్ర ప్రభుత్వానికి, మీ పరిపాలనకు ఇది సిగ్గుచేటు వ్యవహారం కాదా?. 611 మంది చదువుతున్న స్కూల్లో ఇంత జరుగుతున్నా అసలు పట్టించు కోరా? . ఒక ప్రభుత్వం స్పందించాల్సిన తీరు ఇదేనా?" అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. ముఖ్యమంత్రిగా మీరు, ఇంతమంది మంత్రులు ఉండి గాడిదలు కాస్తున్నారా?. గిరిజన బాలికలు, పేద పిల్లలు అంటే అంత చులకనా?. ఒక్క పార్వతీపురం మన్యం జిల్లాలోనే ఒక్క ఏడాదిలో 11 మంది విద్యార్థులు అనారోగ్యంతో మరణించినా మీరు కళ్లుమూసుకున్నమాట వాస్తవం కాదా?. ఈ మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే చంద్రబాబూ. పేదల తలరాతను మార్చేది చదువేనని మేం నమ్మి, అమ్మ ఒడి సహా ఎన్నో సంస్కరణలు తెస్తూ నాడు-నేడు పనుల ద్వారా ఆ స్కూళ్లను దేవాలయాలుగా మార్చాం. కరెంటు, లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్, డిజిటల్ ప్యానెళ్లు, తాగునీరు, మరుగుదొడ్లు సహా 11 రకాల మౌలిక సదుపాయాలను కల్పించాం.పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా రక్షిత తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు పెట్టాం. మా ప్రభుత్వ హయాంలో నిరంతర సమీక్ష, పర్యవేక్షణ ద్వారా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నాం. మీరు అధికారంలోకి వచ్చాక, మీ సుపుత్రుడు విద్యాశాఖను చేపట్టిన తర్వాత, ప్రైవేటు వ్యక్తుల లాభాలకోసం వారితో చేతులు కలిపి, క్రమంగా ప్రభుత్వ విద్యాసంస్థలను నాశనం చేసుకుంటూ వచ్చారు. మా ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలకు వచ్చిన మంచి పేరు ప్రతిష్టలను దెబ్బతీశారు. ..ఇంగ్లిషు మీడియంను, సీబీఎస్ఈ నుంచి ఐబీ దాకా ప్రయాణాన్ని, టోఫెల్ క్లాసులు, 8వ తరగతి వారికి ట్యాబులు, సబ్జెక్ట్ టీచర్స్ కాన్సెప్టు, రోజుకో మెనూతో పెట్టే మధ్యాహ్న భోజనం, గోరుముద్ద వీటన్నింటినీ నాశనం చేశారు. మీ దుర్మార్గాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ఇప్పుడు తగ్గిపోయారు. ఆర్వో ప్లాంట్లు రిపేరు వస్తే వాటిని పట్టించుకునే నాథుడే లేడు. హాస్టళ్లలో విషాహారం కారణంగా మరణాలు సంభవించడమో, ఆస్పత్రుల పాలవడమో పరిపాటిగా మారింది. ఇలాంటి మీ నిర్లక్ష్యమే ఇవాళ కురుపాం ఆశ్రమ పాఠశాలలో గిరిజన బాలికల ఉసురు తీసింది. ..దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఆ కుటుంబాలకు క్షమాపణ చెప్పాలి. ఇప్పటికైనా కళ్లు తెరిచి, వెంటనే పిల్లల ఆరోగ్యం పట్ల, వారి బడుల్లో వసతులపట్ల శ్రద్ధపెట్టాలి. మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం తక్షణమే అందించాలని డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే ఇది ప్రభుత్వం చేసిన తప్పిదం కాబట్టి" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

# చంద్రబాబు పాలనలోనే జోరుగామద్యం మాఫియా

## మండి పడ్డ మాజీ మంత్రి శైలజానాథ్

**అనంతపురం, అక్టోబర్ 5:** చంద్రబాబు ఎప్పుడు ముఖ్యమంత్రిగా వున్నాకూడా మద్యం మాఫియా రాష్ట్రంలో జోరుగ అనంతపురం వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ నాణ్యమైన మద్యాన్ని, సరసమైన ధరకే ఇస్తానంటూ బ్రాండ్ అంబాసిడర్గా మాట్లాడిన సీఎం చంద్రబాబు ఇప్పుడు తంబళ్ళపల్లిలో బయటపడ్డ కల్తీ మద్యం తయారీ డెన్పై ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.ఈ మద్యం తయారీదారులు తన సొంతపార్టీ వారే కావడంతో వారిని కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారని, సూత్రదారులను తప్పించేందుకు సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, కల్తీ మద్యంతో జేబులు నింపుకునే వారికి కూటమి ప్రభుత్వ అండదండలు ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బయపడని కల్తీ మద్యం డెన్లు మరిన్ని ఉన్నాయని, మద్యం ముసుగులో దండుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే..చంద్రబాబు ఆటోడ్రైవర్ల సేవ కార్యక్రమంలో మాట్లాడుతూ దుష్టుల పాలనను అంతమొందించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వానికే దుష్టుల పాలన అనే పదం సరిగ్గా సరిపోతుంది. తెలుగుదేశం వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆనాడే చెప్పారు. ఈ రాష్ట్రానికి పట్టిన దుష్టగ్రహం ఎవరో? ఏడాదిన్నర కూటమి పాలనలో సీఎంగా చంద్రబాబు ఎన్ని అబద్దాలు ఆడారో లెక్కలేదు. చెప్పిన అబద్దాన్ని చెప్పకుండా రాజకీయం చేయడంలో చంద్రబాబు దిట్ట. సూపర్ సిక్స్ అనేదే పెద్ద అబద్ధం. దాని గురించి ఎవరైనా మాట్లాడితే నాలుక మందం అంటూ మాట్లాడతారు.గత వైఎస్ జగన్ ప్రభుత్వంలో లిక్కర్ స్కాం జరిగిందంటూ ఒక బేతాళకథను సృష్టించి, రోజుకో మలుపుతిప్పుతూ డైవర్షన్ పాలిటిక్స్కు పాల్పడుతున్నారు. అసలు స్కాం అంటే ఏమిటీ అంటే ప్రభుత్వపరంగా నడుస్తున్న లిక్కర్ దుకాణాలను ప్రైవేటు వారికి అప్పగించి, వేలం పేరుతో తమకు కావాల్సిన వారికి ఆ మద్యం దుకాణాలను కట్టబెట్టి, వాటికి అనుబంధంగా ఊరూరా బెల్టును ఏర్పాటు చేసుకుని, ఎమ్మార్పీ రేట్లకు మించి ఇష్టం వచ్చిన ధరకు మద్యం అమ్ముకోవడాన్ని లిక్కర్ స్కాం అంటారు. ఇప్పుడు చంద్రబాబు చేస్తున్నది అక్షరాలా ఈ స్కామే.




రాష్ట్రంలో తొంబై తొమ్మిది శాతం మద్యం దుకాణాలు కూటమి నేతల చేతుల్లోనే ఉన్నాయి. ఎవరికైనా వేలంలో వస్తే వారిని బెదరించి మరీ తమ పరం చేసుకున్నారు. దీనిపై విచారణకు సిద్ధమా? అధిక ధరలకు, తమకు నచ్చిన బ్రాండ్లను మాత్రమే అమ్ముతూ దాని నుంచి వచ్చిన డబ్బును కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు వాటాలు వేసుకుని పంచుకుంటున్నారు.

# దేశ పునర్ వైభవానికి హిందుత్వమే మూలాధారం

## ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థ ఆర్ ఎస్ ఎస్.. సేవాహీ పరమో ధర్మ:గా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం

## భారతదేశం ప్రపంచంలో నాల్గవ ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఆర్ఎస్ఎస్ ఏ కారణం..మంత్రి సత్యకుమార్యాదవ్

**ముదిగుబ్బ, అక్టోబర్ 5:** ముదిగుబ్బ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ముదిగుబ్బ శాఖ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ అనేది రాజకీయ సంస్థ కాదని ఇది ఒక సామాజిక సంస్థ అన్నారు. సమాజ సేవ, దేశభక్తి, క్రమశిక్షణ, హిందూ సమాజ ఐక్యత అనే విలువలపై స్థాపించబడిన మహోన్నత సంస్థ అన్నారు. 1925 సెప్టెంబర్ 27న విజయదశమి సందర్భంగా నాగపూర్లో డాక్టర్ కేశవ్ బాలిరాం హెగ్డే ఈ సంఘాన్ని స్థాపించారు. ఈ సంస్థ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101వ సంవత్సరంలోకి అడుగుపెట్టిందనీ, దేశవ్యాప్తంగా సుమారు 85 వేల కేంద్రాల్లో ఈ శతాబ్ది ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు హెగ్డే భావించినట్లుగా, కేవలం భూభాగం, మట్టితోనే దేశం నిర్మాణం కాదని, ప్రతి పౌరుడిలో దేశభక్తి, కర్తవ్యభావన, హిందుత్వం అనే జీవన విధానం ఉండాలన్నారు. హిందుత్వం అంటే మతం కాదని ఇది భారతీయ సంస్కృతి, భారతీయ ఆచార వ్యవస్థ, మన జీవన శైలి అని పేర్కొన్నారు. హిందుత్వం నశిస్తే దేశం యొక్క ఆత్మ నశిస్తుందని, అందుచేత ప్రతి హిందువు హిందుత్వ భావనతో సమాజ సేవకుడిగా తయారవ్వడం ఈ సంస్థ లక్ష్యమన్నారు. వ్యాయామం, ప్రార్థన, క్రీడలు, భజన, సేవా కార్యక్రమాల ద్వారా ప్రారంభమైన ఈ సంస్థ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద సామాజిక సంస్థగా ఎదిగిందన్నారు. వ్యక్తిత్వ నిర్మాణం ద్వారానే జాతి నిర్మాణం సాధ్యమని హెగ్డేవార్ చూపించిన దారిలోనే సంఘం ముందుకు సాగుతోందని ఆర్ఎస్ఎస్ అంటే 'రెడీ ఫర్ సెల్ఫ్ సర్వీస్' అంటే ఎటువంటి స్వార్థం లేకుండా సమాజ సేవ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే సంస్థ అని వివరించారు. భారతదేశం నేడు ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడానికి ఆర్ఎస్ఎస్ వంటి సంస్థలే కారణమన్నారు. స్వయంసేవకులుగా సేవ చేసిన అటల్ బిహారి వాజ్పేయి, లాల్కృష్ణ అద్వానీ, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతిగా ఉన్న వెంకయ్య నాయుడు, ప్రస్తుత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వంటి మహానుభావులు ఆర్ఎస్ఎస్ శిక్షణ పొందిన స్వయం సేవకులేనన్నారు. సమాజ సేవ, దేశసేవ, క్రమశిక్షణ, నిస్వార్థత వంటి విలువలే వారిని దేశ నాయకులుగా తీర్చిదిద్దాయన్నారు. సంఘం చూపిన మార్గం దేశానికి మార్గదర్శకమని, వ్యక్తి నిర్మాణం ద్వారానే సమాజం బలపడుతుందని, సమాజం బలపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని. ప్రతి యువకుడు హిందుత్వ భావనతో, సేవా దృక్పథంతో, నిస్వార్థతతో ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. 'సేవా హి పరమో ధర్మః' సేవే పరమ ధర్మమని గుర్తుంచుకోవాలి, అన్నారు. ?ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త లక్ష్మణ్, సహకార్యవాహ శరత్ బాబు, ప్రాంత ప్రచారక్ అంబటి ప్రకాష్, సోమల ప్రకాష్, వెంకటేశ్వర, ప్రసాద్, మహేష్, నాగేష్, ఆర్ఎస్ఎస్ స్థానిక శాఖ కార్యకర్తలు, స్వయంసేవకులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పూర్వోదయ స్కీం..

(మొదటి పేజీ (తరువాయి))



వివరించారు.ప్రతి రైతును పరిశ్రమలకు అనుసంధానం చేసేలా ప్రణాళికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇలా చేయగలిగితే... రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లదని చెప్పారు. ఈ మేరకు ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఎఫ్పీఓలకు కేంద్రం ఆర్థికంగా అండగా నిలుస్తోందని చంద్రబాబు వివరించారు. ఉద్యాన రంగ రైతులకు.. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు అందరికీ కలిసి వచ్చేలా ఓ వర్క్ షాప్ నిర్వహించాలని ఆదేశించారు. అన్ని రకాల ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబులిటీ వచ్చేలా చూడాలని చెప్పారు. అలాగే ఆక్వా ఉత్పత్తుల సాగు రెట్టింపయ్యేలా చూడాలన్నారు. ఆక్వా కల్చర్ యూనివర్శిటీ ఏర్పాటుపై ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న లాజిస్టిక్స్ ను కూడా పూర్తిగా వినియోగించుకోగలిగితే రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి ప్రతి రైతుసేవా కేంద్రం పరిధిలో 2 వేల హెక్టార్ల వ్యవసాయ, ఉద్యాన పంటలు ఉన్నాయని... ఆ రైతు సేవా కేంద్రాల పరిధిలో ఏయే పంటలు ఉన్నాయనే విషయాన్ని విశ్లేషించి... రైతులకు అన్ని రకాలుగా అవగాహన కల్పించేలా రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బందిని వినియోగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. క్లస్టర్ ఆధారంగా పశువుల కోసం సామూహిక షెడ్ల నిర్మాణంపై ఫోకస్ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. పశువుల కోసం ఏర్పాటు చేసే సామూహిక షెడ్ల నిర్వహణ, పశు పోషణ బాధ్యతలను డ్వాక్రా సంఘాలకు అప్పచెప్పే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. పశువుల షెడ్ల ఏర్పాటుతో పాటు.. పాల ఉత్పత్తి యూనిట్లు, చిల్లింగ్ యూనిట్లు, దాణా బ్యాంకులు, బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పశువుల సంఖ్యను పెంచడం, పాల ఉత్పత్తి పెరిగేలా చూడడం... పశు వ్యాధులను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని.. ఆ పార్కుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లు ఉండేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో మంత్రి అచ్చెన్నాయుడు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎంల అభ్యర్థుల కలర్ ఫోటోలు

(మొదటి పేజీ (తరువాయి))


నోడల్ అధికారి, సెంట్రల్ సెక్యూరిటీ ఫోర్స్ ప్రతినిధులతో సమావేశమైంది. ఆ వెంటనే చీఫ్ సెక్రటరీ, డెరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఇతర బ్యూరోక్రాట్లతో రాష్ట్రస్థాయిలో సమన్వయంపై సమీక్ష జరిపింది.బిహార్లోని 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 22వ తేదీలోగా ఎన్నికలు నిర్వహిస్తామని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఎలక్షన్ కమిషన్ టీమ్ మొత్తం రెండ్రోజులుగా బిహార్లోనే ఉందని, రాష్ట్ర పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల అధిపతులు, నోడల్ అధికారులతో సమావేశాలను నిర్వహించామని చెప్పారు. ఛాత్ పండుగను ఎంత ఉత్సాహంగా జరుపుకుంటామో అంతే ఉత్సాహంతో బిహార్ ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతమైనందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు.ఈవీఎంలపై సీరియల్ నెంబర్ ఫాంట్ పెద్దదిగా, అభ్యర్థుల ఫొటోలు కలర్లో ఉంటాయని, ఈ ప్రక్రియ బిహార్ ఎన్నికల నుంచే మొదలవుతోందని చెప్పారు. ఈవీఎంలలో బ్యాలెట్ పెపర్ ఇన్సర్ట్ చేసినప్పుడు ఫొటో బ్లాక్ అండ్ వైట్లో ఉంటే గుర్తించడం కష్టమవుతోందని, ఎన్నికల గుర్తుల విషయమూ అంతేనని అన్నారు. ఈసారి నుంచి దేశవ్యాప్తంగా సీరియల్ నెంబర్ ఫాంట్లు పెద్దవిగా ఉండేలా, అభ్యర్థుల ఫొటోలు కలర్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కాగా, ఎన్నికల కమిషన్తో జరిపిన సమావేశంలో బిహార్ ఎన్నికలు ఒకటి లేదా రెండు విడతల్లో పూర్తి చేయాలని వివిధ పార్టీలు కోరాయి. ఒకే దశలో ఎన్నికలు నిర్వహించాలని నితీష్ సారథ్యంలోని జనతాదళ్-యునైటెడ్ (జేడీయూ) కోరగా.. జేడీయూ భాగస్వామ్య పార్టీగా ఉన్న బీజేపీ ఒకటి లేదా రెండు దశల్లో ఎన్నికలు జరపాలని సూచించింది. లాలూ ప్రసాద్ యాదవ్ ఆర్జేడీ ఒకటి లేదా రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు సుముఖత తెలిపింది.

# కల్తీమద్యం కేసు మార్పు

(మొదటి పేజీ (తరువాయి))

కంకణం కట్టుకున్నట్టున్నారు అంటూ విమర్శించారు.వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా.. 'చంద్రబాబు.. మద్యానికి బ్రాండ్ అంబాసిడర్గా మారిన మీరు, ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలోనూ రాష్ట్రాన్ని నంబర్ వన్గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నట్టున్నారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీయే పెట్టి సప్లై చేసిన ఘటన రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనంగా నిలుస్తోంది. రాష్ట్రానికి సంపద పెరగడం సంగతేమోకాని, లిక్కర్ సిండికేట్లతో, నకిలీ మద్యం తయారీల ద్వారా, ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి మీ పార్టీ నాయకులు గడించిన అక్రమ సంపాదనను పైనుంచి కింది వరకూ వీరంతా పంచుకుంటున్నారు. వ్యవస్థీకృతంగా ఈ దందా కొనసాగుతోంది.మీ లిక్కర్ సిండికేట్లకు, గ్రామస్థాయి వరకూ విస్తరించిన బెల్టుషాపుల మాఫియాలకు, కల్తీ మద్యం వ్యాపారానికి అడ్డు రాకూడదనే ఉద్దేశంతోనే ఒక వ్యూహం ప్రకారం మీరు ప్రభుత్వ మద్యం దుకాణాలపై విష ప్రచారం చేశారు. ఉద్దేశపూర్వకంగా వాటిని తీసివేసి, వాటి స్థానంలో మీ సిండికేట్లకు అప్పగించారు. మద్యం దుకాణాలు టీడీపీ వాళ్లవే. బెల్టు షాపులు టీడీపీ వాళ్లవే. ఇల్లీగల్ పర్మిట్ రూమ్లు టీడీపీ వాళ్లవే. అక్రమ మద్యం తయారీ దారులు కూడా టీడీపీ నేతలే. వాళ్లు తయారుచేస్తారు, ఆ తయారు చేసిన దాన్ని మీ వాళ్లే, మీ షాపులద్వారా, మీ బెల్టు షాపుల ద్వారా అమ్ముతారు. అలా వచ్చిన డబ్బును వాటాలు వేసుకుని పంచుకుంటారు. రాష్ట్రంలో ప్రతి మూడు బాటిళ్లలో ఒకటి కల్తీ మద్యమేనన్న వార్తలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి.లిక్కర్ వ్యవహారంలో మీ వ్యవస్థీకృత నేరాల ద్వారా ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడ్డమే కాదు, ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన డబ్బును మీరు దోచుకుంటున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ మద్యం దుకాణాలను రద్దుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయాలను పెంచారు. మార్టు పెట్టారు, తిరిగి మళ్లీ ఇల్లీగల్ బెల్టుషాపులు తెరిచారు, ప్రతి వీధిలోనూ పెట్టారు, రాత్రిపగలు తేడాలేకుండా లిక్కర్ అమ్మడం మొదలుపెట్టారు. ఇల్లీగల్ పర్మిట్ రూమ్లు తెరిచారు.

# నెట్ఫ్లిక్స్పై తీవ్ర ప్రభావం




**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 5 :** నెట్ఫ్లిక్స్ను బాయ్కాట్ చేయాలన్న ఎలాన్ మస్క్ పిలుపుతో సంస్థపై భారీ ప్రభావం పడింది. నెట్ఫ్లిక్స్ మార్కెట్ విలువ ఏకంగా 15 బిలియన్ డాలర్ల మేర తగ్గింది. కేవలం రోజున్నర వ్యవధిలో కంపెనీ షేర్ల ధర 4.3 శాతం మేర తగ్గిపోయింది. ఏప్రిల్ తరువాత ఈ స్థాయిలో షేరు ధర పడిపోవడం ఇదే తొలిసారిపిల్లల భద్రత కోసం నెట్ఫ్లిక్స్ను బాయ్కాట్ చేయాలని మస్క్ పిలుపునిచ్చారు. నెట్ఫ్లిక్స్లో డెడ్ ఎండ్ పారానార్మల్ పార్క్ అనే షోపై ఆగ్రహంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. షోలో ఓ టీనేజర్ను ట్రాన్స్జెండర్గా చూపించడంపై మస్క్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను ఇప్పటికే తన సబ్స్క్రిప్షన్ను రద్దు చేసుకున్నట్టు తెలిపారు. పిల్లల కోసం నెట్ఫ్లిక్స్ను బాయ్కాట్ చేయాలని అన్నారు. దీంతో, నెట్టింట క్యాన్సిల్ నెట్ఫ్లిక్స్ ట్రెండ్ మొదలైంది. జనాలు తమ సబ్స్క్రిప్షన్ను రద్దు చేసుకున్నామంటూ స్క్రీన్ షాట్స్ను పోస్టు చేశారు. దీంతో, స్వల్ప వ్యవధిలోనే సంస్థ షేరు విలువ ఏకంగా 2 శాతం మేర పతనమైంది.వాస్తవానికి ఈ షో 2023లోనే నిలిచిపోయింది. అయితే, అందులోని కొన్ని క్లిప్స్ ఇటీవల మళ్లీ వైరల్ అయ్యాయి. ఇలాంటి షోలకు ట్రాన్స్జెండర్ వోక్ ఎంజెడానే కారణమని జనాలు దుమ్మెత్తిస్తారు. మస్క్కు కూడా ఈ పోస్టులకు ప్రాధాన్యం ఇచ్చారు. మరోవైపు, ఈ షో రూపకర్త హామిష్ స్టీల్పై జనాల దృష్టి మళ్లింది. ట్రాన్స్జెండర్ అయిన హామిష్ తమ వామపక్ష, వోక్ ఎజెండాను ముందుకు తోస్తున్నారని అగ్గిమీద గుగ్గిలమయ్యారు. ఈ క్రమంలో జనాగ్రహం నెట్ఫ్లిక్స్పై మళ్లింది. అయితే, ఈ వివాదంపై నెట్ఫ్లిక్స్ ఇప్పటివరకూ స్పందించలేదు. అయితే, గతంలోనూ సంస్థ ఇలాంటి కాంట్రవర్సీలను ఎదుర్కొంది.



ఎద్దు కళ్లకు గంతలు కట్టి గొర్రుతో విత్తనం వేసిన దృశ్యం

## కళ్లకు గంతలు కట్టి ఒంటెద్దు గొర్రుతో 10 ఎకరాల్లో విత్తనం

### రైతు దుబ్బ గోపాల్ రెడ్డి ప్రతిభ.. వీక్షించేందుకు తరలివచ్చిన రైతన్నలు..

**ఆత్మకూరు, అక్టోబర్ 5:**
కళ్లకు గంతలు కట్టుకుని ఏకంగా పది ఎకరాల భూమిలో విత్తనం విత్తిన ఒంటెద్దు గొఱ్ఱుసాగు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆత్మకూరు మండలకేంద్రంలో ఆదివారం ఉదయం పాలెం వెంకటనారాయణ రెడ్డి పొలంలో ఒంటెద్దు గొర్రుతో విత్తనం వేసిన దృశ్యం సినిమా షూటింగ్‌ను తలపించింది. ఆత్మకూరుకు చెందిన దుబ్బ గోపాల్ రెడ్డి ఎద్దు కళ్లకు గంతులు కట్టి విత్తనాల గొఱ్ఱుతో విత్తనం వేసాడు. ఈ సంఘటనను చూసెందుకు మండలంలోని రైతులు కూడేరు, కళ్యాణదుర్గం మండలాలకు చెందిన రైతులు ఆదివారం మండల కేంద్రానికి తరలివచ్చారు. గోపాల్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటి ప్రయోగం చేస్తూనే ఉన్నారు. ప్రతి ఏటా అనుకున్న లక్ష్యం సాధిస్తున్నారు. విత్తనం పూర్తి అయిన అనంతరం సాయంకాలం రైతును ఎద్దుతో కలిపి ఊరేగించారు.

## ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 5:**
ఆర్యవైశ్య మహిళలు, విద్యార్థులు ప్రతి రంగంలోనూ ముందుండి ఆర్యవైశ్యుల కీర్తిని చాటాలని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని ఆర్యవైశ్య బాలుర వసతి గృహం ప్రాంగణంలోని ఆవోపా హాల్‌లో అవోపా ఎడ్యుకేషనల్ సొసైటీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మేడా నాగరాజు, గౌరవాధ్యక్షులు చంద్రమోహన్ గుప్తా, అధ్యక్షులు జయంతి శ్రీనివాసులు శెట్టి, కార్యదర్శి జి.కృష్ణయ్య, కోశాధికారి పణిభూషణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 2000లో ప్రారంభించి దాతల సహకారంతో 25 సంవత్సరాల రజతోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.
అవోపా ఎడ్యుకేషన్ సొసైటీ ముఖ్య ఉద్దేశం వైద్యం, ఆరోగ్యం, ఉపాధి,



నగదు పురస్కారాన్ని అందుకుంటున్న ఆర్యవైశ్య విద్యార్థులు



నగదు పురస్కారాన్ని అందుకుంటున్న ఆర్యవైశ్య విద్యార్థులు

విద్యను ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్యలకు అందజేయడమన్నారు.
ఆర్యవైశ్య మహిళలకు ఉచితంగా 45 రోజులు పాటు కుట్టు శిక్షణ ఇస్తామన్నారు. భవిష్యత్తులో మరికొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఉచితంగా 8 మందికి కుట్టు మిషన్లు, ముగ్గురికి ఉన్నత చదువులు చదవడానికి ఆర్థిక సహాయం, టెన్త్ నుండి పీజీ వరకు చదువులో ప్రతిభ కనబరిచిన 29 మంది ఆర్యవైశ్య విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేశారు.
ప్రపంచ ఉపాధ్యాయ సందర్భంగా ఆర్యవైశ్య ఉపాధ్యాయులు అనంతయ్య, మేడా సురేష్, మధుసూదన్, నారిసేపల్లి నాగభూషణంను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడా రామనాథయ్య, నాగరాజు, పోడవల రమేష్, బలభద్ర ప్రమీలమ్మ, లహరి, జక్కా నాగభూషణం, అడ్వకేట్ అవ్వ సురేష్ పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

## ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం

**అనంతపురం రూరల్, అక్టోబర్ 5:**
అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. సత్యనారాయణ జయంతి సందర్భంగా వారి సతీమణి శ్రీమతి శారద, కుమార్తెలు హిమబిందు, మాధవి, మాధురి సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం చేసినట్లు చైర్పర్సన్ శ్రీమతి.డాక్టర్ .ఎస్. నిర్మలమురళి తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. అవసరంలోనూ ఆపదలోనూ ఉన్నవారికి సహాయం చేయాలని కోరారు. ఇవాళ దాదాపు 150 మందికి పైగా అన్నదానం చేసామన్నారు. పేదల ఆకలి తీర్చడం అదృష్టంగా భావించి వీలున్న ప్రతి ఒక్కరు అన్నదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఓబుళపతి, నబీరసూల్, చంద్రశేఖర్, రవి కుమార్, శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నయనమనోహరం శ్రీహరి కళ్యాణం

**అనంతపురం కల్చరల్, అక్టోబర్ 5:**
శ్రీ శివబాల యోగి మహరాజ్ ఆశ్రమం శ్రీ అనంతేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీహరి కళ్యాణోత్సవం నేత్ర మనోహరంగా సాగింది. ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీహరికి ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించి. ఉత్సవ విగ్రహాలను మేళ తాళాలతో కళ్యాణ మండపానికి తీసుకువెళ్లారు భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామివారికి పంచామృత , పుష్పార్చన, చేశారు. హైందవ సాంప్రదాయంలో జీలకర్ర బెల్లం, మంగళ వాయిద్యాల నడుమ మాంగళ్య ధారణ వేదమంత్రాలు నిర్వహించారు. కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.



శ్రీదేవి భూదేవి సమేత శ్రీహరి కళ్యాణోత్సవం నిర్వహించిన దృశ్యం



ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న దృశ్యం

## ముగిసిన వైపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

### టోర్నమెంట్ విజేత రాయల చెరువు జట్టు..

**యాడికి., అక్టోబర్ 5 :**
దసరా పండుగ సందర్భంగా యాడికి యువత ఆధ్వర్యంలో నిర్వహించిన యాడికి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ అత్యంత దిగ్విజయంగా ముగిసింది. యాడికి మండల కేంద్రంలోని వేబలపాడు రోడ్డులో మార్కెట్ యార్డ్ మైదానంలో దసరా పండుగ పురస్కరించుకొని నిర్వహించగా ఈ టోర్నమెంట్లో మొత్తం 72 జట్లు పాల్గొనగా ఫైనల్లో పెద్ద వడుగూరు. రాయల చెరువు జట్టు తలపడ్డాయి.మొదటిగా బ్యాటింగ్ చేసిన పెద్దవడుగూరు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 90 పరుగులు సాధించింది. అనంతరం బ్యాటింగ్ చేసిన రాయల చెరువు జట్టు నిర్ణీత 10.2 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 93 పరుగులు సాధించి 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. యాడికి ప్రీమియర్ లీగ్ విజేత రాయల చెరువు జట్టు రన్నరపుగా పెద్ద వడుగురు జట్టు ట్రోఫీ లను అందుకోవడం జరిగింది..మూడవ స్థానం ను పెద్ద పప్పూరు, నాల్గవ బహుమతి ని యాడికి జట్లు ట్రోఫీ లను అందుకున్నాయి. మొదట విజేతగా గెలిచిన రాయలచెరువు జట్టుకు 40 వేల రూపాయలను నీలూరు విశ్వనాథ్ మరియు బేల్దారి బాలకృష్ణ అందజేశారు. రెండవ బహుమతిని 30 వేల రూపాయలను అబ్దుల్ రజాక్ మరియు అజయ్ బాబు జ్ఞాపకార్థం అరుణ్ బాబు అందజేయడం జరిగింది. మూడవ బహుమతిగా 20వేల రూపాయలను కడ్డీల ముత్యాలు.విశ్వం, శేఖర్ అందజేశారు. నాలుగో బహుమతిగా 10,000 రూపాయలను మోహన్ రెడ్డి తిరుమల ఎలక్ట్రికల్స్. కుంభకు బిర్యానీ ప్రవీణ్ అందజేశారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా పెద్దపప్పూరుకు చెందిన నరేష్ కి అలాగే బెస్ట్ బ్యాట్స్మెన్ గా రాయల చెరువు జట్టుకు చెందిన



ఉత్తమ క్రీడాకారుడుగా ఎంపికైన చంద్రశేఖర్

శేఖర్కి బెస్ట్ బౌలర్గా యాడికి చెట్టుకు చెందిన అమర్నాథ్ కి టోపీలను స్టార్ పారడైస్ ఇంగ్లీష్ మీడియం యాజమాన్యం ఇలాహి, రంగస్వామి, అందజేశారు. అలాగే ఈ కార్యక్రమానికి షామీయనాలు కుర్చీలు ప్రదానం చేసిన జనసేన కన్వీనర్ సునీల్ కుమార్ మరియు త్రాగునీటి సౌకర్యం కల్పించిన గుండా నారాయణస్వామి, తిరం పురం నీలకంఠ గారిని అలాగే ప్లేయర్లకు ఫైనల్ మ్యాచ్ నందు భోజనం సదుపాయం కల్పించిన మైలా రామచంద్ర అలాగే బహుమతులు ప్రధానం చేసిన దాతలకు నిర్వాహకులు శాలువాలతో మెమంటో లతో సత్కరించడం జరిగింది. విచ్చేసి వారి టీమ్ ని ఆధ్యాంతం ప్రోత్సాహించి నిర్వాహకులు జాన్సన్, కరుణాకర్, సాయి, ప్రసన్న, మధు, ప్రసాద్, మిద్దె రంగాను అభినందించారు.



క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతి గెల్చుకున్న రాయల చెరువు జట్టు



సాయి నాగ ప్రతాప్ ( ఫైల్‌ఫోటో)

## ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

**యాడికి. అక్టోబర్ 5 :**
యాడికికి గ్రామానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి సాయి నాగప్రతాప్ అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు స్థానికులు చెప్పారు. యాడికిలో శనివారం సాయి నాగప్రతాప్ నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో బైక్ ఢీకొంది. తీవ్రంగా గాయపడ్డాడు. తాడిపత్రి ఆసుపత్రికి, అనంతరం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే పోలీసులు దర్యాప్తు లో తెలియాల్సి ఉంది.



విచారణ జరుపుతున్న త్రిసభ్య కమిటీ సభ్యులు

## శిశుగృహంలో శిశువు మృతిపై అధికారుల విచారణ

**అనంతపురం, అక్టోబర్ 5 :**
శిశు సంక్షేమ శాఖకు అనుబంధంగా ఉన్నట అనంతపురం నగరంలోని శిశు గృహవంలో ఈనెల రెండవ తేదీ శిశువు మృతి చెందడం కేవలం సిబ్బంది నిర్లక్ష్యం వల్ల జరిగిందని వివిధ ప్రసార మధ్యమాలలో రావడంతో జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణకు ఆదేశించారు. త్రీమెన్ కమిటీగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఈబి.దేవి, ఐసీడీఎస్ పిడి నాగమణి, ప్రభుత్వ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.రవికుమార్ ను నియమించి విచారణకు ఆదేశించారు. దీంతో వీరు ఆదివారం శిశుగృహంలో విచారణ చేపట్టారు. అక్కడ పనిచేస్తున్న మేనేజర్ దీప్తి, సోషియల్ వర్కర్ లక్ష్మీదేవి, ఆయాలు, ఏయన్ఎ, శిశు గృహం కో ఆర్డినేటర్ శ్రీదేవిని విడివిడిగా విచారించారు. అనంతరం సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కి అందజేస్తామని విచారణ అధికారులు తెలిపారు.



విచారణ జరుపుతున్న త్రిసభ్య కమిటీ సభ్యులు

## నేడు కృష్ణా జలాలకు "జలహారతి" కార్యక్రమం

### ఎం.ఎల్.ఏ ఎం.ఎస్.రాజు .. మాజీ ఎం.ఎల్.సి గుండుమల తిప్పేస్వామి..





**రొళ్ల, అక్టోబర్ 5:**
హంద్రీనీవా ప్రాజెక్టులో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా కృష్ణా జలాలు గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటి ప్రాధాన్యతగా మడకశిర నియోజకవర్గానికి చేరుకొన్న సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు మడకశిర మండలం, మనూరు చెరువు వద్ద "జల హారతి" నిర్వహిస్తుండం జరుగుతుందని ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. ఈ బృహత్ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం లోని ప్రజలు, రైతులు, మహిళలు, తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి విజ్ఞప్తి చేశారు.

## రేపు హైదరాబాద్ ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనం ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబర్ 5:**
హైదరాబాద్ నగరంలోని ఎర్రంమంజిల్ లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక , ఉన్నత పాఠశాల భవనాన్ని సోమవారం ప్రారంభించనున్నారు. ప్రస్తుతం నూతనంగా నిర్మిస్తున్న నిమ్స్ కు కేటాయించిన ప్రాంతంలో ఈ పాఠశాల పాత భవనంలో ఇప్పటి వరకు కొనసాగేది. నిమ్స్ విస్తరణలో భాగంగా నూతన బ్లాక్స్ నిర్మిస్తున్న నేపథ్యంలో పాఠశాలకు కూడా నూతన భవనాలు నిర్మించాలని నిర్ణయించారు. అందులో భాగంగా 40 గదులతో రెండతస్తుల్లో నూతన భవనాన్ని ఎం ఈ ఐ ఎల్ నిర్మించింది. ఈ భవనాన్ని సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎం ఎల్ ఏ దానం నాగేందర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, కార్పొరేటర్ విజయారెడ్డి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఎం ఈ ఐ ఎల్ ప్రాజెక్ట్స్ విభాగం అధ్యక్షులు కే గోవర్ధనరెడ్డి, ఎం ఈ ఐ ఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలబొమ్ము నాగేంద్రబాబు తదితరుల సమక్షంలో ప్రారంభిస్తారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక గదులు, గ్రంథాలయం, ల్యాబ్ మొదలైనవి రెండు అంతస్తుల్లో నిర్మించారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో నాలుగొందల మంది విద్యార్థులు చదువుతున్నారు. మరో మూడొందల మంది విద్యార్థులు పెరిగినా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ నూతన భవనాన్ని నిర్మించారు. అదనంగా మరో రెండు అంతస్తులు భవిష్యత్తులో నిర్మించుకునేందుకు అనువుగా దీని డిజైన్ రూపొందించారు. ఇదే ప్రాంతంలో ఉన్న రవీంద్ర నికేతన్ ఎయిడెడ్ పాఠశాల కు కూడా నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ పాఠశాలలో రెండొందల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులు పెరిగినా భవిష్యత్ లో మరో రెండు అంతస్తులు నిర్మించుకునేందుకు అనువుగా డిజైన్ రూపొందించారు. నిర్మాణ దిశలో ఉన్న దీనిని త్వరలో ప్రారంభించనున్నారు.

## జిఎస్‌టి తగ్గించని వ్యాపారస్తులు

### రైతుల గగ్గోలు..

**రొళ్ల, అగళి, అక్టోబర్ 6:**
రోళ్ల, అగళి మండలాల్లోని పలు హార్డ్‌వేర్ దుకాణాల్లో వస్తువులకు జీఎస్టీ తగ్గించకుండా పాతరేట్లుతోనే విక్రయిస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. తగ్గించిన జిఎస్‌టి ధరల బోర్డు ఏర్పాటు చేసి ప్రజలకు తగ్గించిన విక్రయాలు జరిపాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తెలుపుతున్నా అదేమి పట్టనట్లుగా వ్యాపారస్థులు తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. దీంతో రైతులు అడిగితే తగ్గించి అమ్ముతున్నట్లు బుకాయిస్తున్నారు. ముఖ్యంగా గతంలో డ్రిప్ పరికరాలకు సంబంధించి కావేరి కంపెని పేపర్ లేటారల్ 1000 మీటర్లు రూ. 1,250కు అమ్మేవారు. ప్రస్తుతం తగ్గిన జీఎస్టీ ప్రకారం 18 శాతం నుంచి 5 శాతానికి రూ. 1100కు అమ్మాలి. ఇదే తరహాలో మిగతా వస్తువులు అమ్ముతున్నారు. ప్రముఖ పట్టణాలు శిర, మధుగిరిలో మాత్రం కొత్త ధరలు అమలలావుతున్నాయి. ఆలాగే బిల్‌లు కూడా ఇవ్వండం లేదు. జీఎస్టీ బోర్డుల ఏర్పాటు కూడా లేదు. సంబంధిత సేల్స్ టాక్స్ అధికారులకు మామూళ్లు ముట్టచెప్పడంతో పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నరు. .ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తు చేతులు దులుపుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతధికారులు చర్యలు తీసుకుని న్యాయం జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

## డిసెంబర్ నెలాఖరుకు అక్రిడిటేషన్స్ ఇవ్వకపోతే న్యాయపోరాటం

### ఏపిఎంఎఫ్ ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి ..

**విజయవాడ, అక్టోబర్ 5:**
డిసెంబర్ నెలాఖరు నాటికి రాష్ట్రంలో జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ల జారీ ప్రక్రియ పూర్తి చేయకపోతే న్యాయపోరాటం చేస్తామని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపిఎంఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లీబాబురెడ్డి హెచ్చరించారు. ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం ఆదివారం నాడు విజయవాడ పటమటలోని ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఫెడరేషన్ సమన్వయకర్త బి. సతీష్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఢిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 24 వేల మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఉండేవని, వైసీపీ హయాంలో అక్రిడిటేషన్లను 9 వేల మందికే ఇచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పని చేసే జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని గుర్తు చేశారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తయినా వైసీపీ హయాంలో ఇచ్చిన అక్రిడిటేషన్లనే రెన్యూవల్ చేస్తున్నారే తప్ప కొత్త అక్రిడిటేషన్లు ఇవ్వలేదని ఆయన తెలిపారు. ఏపిఎంఎఫ్ ఆవిర్భవించి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టామని, 2026 జనవరి నెలాఖరు వరకు సభ్యత్వ నమోదు పూర్తి చేసి ఏపిఎంఎఫ్ సభ్యులందరికి గ్రూప్ ఇన్సూరెన్స్ చేయిస్తామని ప్రకటించారు. జిల్లాల వారీగా ఏపీఎంఎఫ్ దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి తెలిపారు. ఏపిఎంఎఫ్ కు అనుబంధంగా చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం పని చేస్తుందని, త్వరలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి చెప్పారు. రాష్ట్రంలో పని చేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని, జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణా తరగతులు అవసరం అని, అయితే ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా కొన్ని యూనియన్ల సభ్యులకు మాత్రమే శిక్షణ ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. దీనిపై ప్రభుత్వానికి ఏపిఎంఎఫ్ తరపున ఫిర్యాదు చేయనున్నట్లు ఢిల్లీబాబు రెడ్డి తెలిపారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విభజన తరువాత మన రాష్ట్రంలోని జర్నలిస్టుల కోసం ఆవిర్భవించిన ఏపిఎంఎఫ్ ను బలోపేతం చేసుకోవలసిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఏపీఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా చొల్లంగి అప్పాజీ (బి.ఆర్.కె న్యూస్ గోదావరి జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్), రాష్ట్ర కార్యదర్శులుగా సత్య (టీవీ 9 ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), డోలా అప్పన్న (శ్రీకాకుళం), సురేందర్ రెడ్డి(తిరుపతి), సోమశేఖర్ (చిత్తూరు), డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా కాకర సుధీర్ (ఏబిపి దేశం ఉమ్మడి తూర్పుగోదావరి), విశాఖపట్నం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా పి. శంకరరావులను నియమిస్తున్నట్లు ఏపిఎంఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఢిల్లీబాబు రెడ్డి ప్రకటించారు.



రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న ఏపిఎంఎఫ్ ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లీబాబు రెడ్డి



శ్రీ సిద్దేశ్వర స్వామికి పూలతో అలంకరణ

## హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు

**అమరాపురం, అక్టోబర్ 5:**
మండల పరిధిలో హేమావతిలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం. ఆదివారం శ్రీ సిద్దేశ్వర స్వామికి అర్చకులు అభిషేకం, రుద్రాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలతో శ్రీ సిద్దేశ్వర స్వామిని అలంకరణ చేశారు. వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు అందజేశారు. కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు పాల్గొని తమ మొక్క బడులు తీర్చుకున్నారు. పూజా కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## వైకాపా డిజిటల్ బుక్ ఆవిష్కరణ నేడు

**కార్యక్రమం విజయవంతం చేయండి.. మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్..**

**అగళి, అక్టోబర్ 5:**
అగలి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలోని వైయస్సార్ విగ్రహం వద్ద సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు నిర్వహించే వైయస్సార్సీపి డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు స్టూడియో శ్రీనివాస్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప హాజరువుతారని అన్నారు. కావున మండలంలోని రాష్ట్ర, నియోజకవర్గ వివిధ హోదాలలో ఉన్న నాయకులు పంచాయతీ సర్పంచులు పంచాయితీల కన్వీనర్లు, కమిటీ సభ్యులు పంచాయతీ పరిధిలో ఉన్న అనుబంధ విభాగపు కన్వీనర్లు, కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు,మండల వైస్ ఎంపీపీ. ఎంపీటీసీలు. మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, హాజరై డిజిటల్ బుక్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కోరారు.



## నేడు కృష్ణా జలాలకు జలహారతి

**కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.. మండల టిడిపి నాయకులు..**

**అగళి, అక్టోబర్ 5:**
ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి మడకశిర మండలం మణూరు గ్రామం చెరువులో చేపట్టబోయే "జలహారతి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి, సింగల్ విండో అధ్యక్షులు కుమార స్వామి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కేంచుయాదవ్, శివరాములు, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టు లో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా కృష్ణా జలాలు గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటి ప్రాధాన్యతగా మడకశిర నియోజకవర్గానికి నీళ్లు చేరుతున్న సందర్భంగా సోమవారం ఉదయం 10.00 గంటలకు మడకశిర మండలం, మనూరు చెరువు వద్ద మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా "జల హారతి" నిర్వహిస్తుండడం చాలా శుభ పరిణామమన్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం లోని ప్రజలు, రైతులు, మహిళలు, తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.





# యువతలో ఆధ్యాత్మిక చైతన్యానికి దేవాలయాలు కీలకం

**బత్తలపల్లి, అక్టోబర్ 5:**
మన సాంప్రదాయ విలువలు, ఆధ్యాత్మిక చైతన్యం యువతలో తీసుకురావడానికి దేవాలయాలు కీలకమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గంటాపురం గ్రామంలో నిర్వహించబడిన శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వేరువేరుగా పూజల్లో పాల్గొన్నారు. వారు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పూర్ణకుంభంతో, వేదపండితులు వారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

గ్రామ ప్రజలు, భక్తులతో మంతనాలు జరిపి వారి అభ్యర్ధనలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సాంప్రదాయాలు, విలువలు. ఆధ్యాత్మిక చైతన్యం సమాజానికి బలాన్నిస్తాయన్నారు. దేవాలయాలు భక్తి, సేవ, సాంస్కృతిక ఏకత్వానికి ప్రతీకలు అన్నారు. ఇలాంటి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు యువతలో భక్తి భావనను పెంపొందించి సమాజానికి స్ఫూర్తినిస్తాయన్నారు. అనంతరం మంత్రి సత్యకుమార్ దంపెట్ల గ్రామంలో నిర్వహించబడిన శ్రీ సీతారాముల దేవస్థానం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. భూమి పూజ సందర్భంగా మంత్రికి గ్రామ పెద్దలు, భక్తులు, స్థానికులు మన స్వాగతం పలికారు. కార్యక్రమం ప్రారంభంలో వేదపండితులు వేదమంత్రోచ్చారణల ముద్య పూజా కార్యక్రమాలను నిర్వహించగా, అనంతరం శ్రీ సీతారాముల దేవస్థానం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన మంత్రి సత్య కుమార్ యాదవ్, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరైన మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు


# ఘనంగా నామకరణ మహోత్సవ వేడుకలు

**హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి..**

**అగళి, అక్టోబర్ 5 :**
అగళి మండల పరిధిలోని కోడిపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి దివంగత కే ఎన్ జి బ్రదర్స్,సీనియర్ టిడిపి నాయకులు కే ఎన్ రమేష్ సోదరుడు ఎల్ఐసి ఏజెంట్ శ్రీనాథ్ మనవడి నామకరణ మహోత్సవ వేడుకలు అదే గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధిలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జెడ్పిటిసి ఉమేష్,పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి కే ఎన్ జి బ్రదర్స్ కుటుంబీకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తో పాటు రాష్ట్రవక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,అగళి మండల జడ్పిటిసి ఉమేష్,అగళి మండల నాయకులు కన్వీనర్ తిప్పే స్వామి,మాజీ సింగల్ విండో అధ్యక్షుడు ఇరిగేపల్లి శ్రీనివాస్,క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు,యువ నాయకుడు బొమ్మసానిపల్లి ఎస్బిఐ మంజునాథ్,సింగల్ విండో డైరెక్టర్ శివప్ప, మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, మండల బిసీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతరాజు, మాజీ మండల కన్వీనర్ షౌకత్ అలీ ఖాన్,రోల్ల కొండ రామకృష్ణ,జయరామప్ప, హెచ్ఎం పల్లి రఘు, నాయకులు,కార్యకర్తలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



యువ నాయకులతో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి





చిన్నారిని ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. చిన్నారికి నామకరణం చేసి ఆశీర్వదిస్తున్న కేఎన్ రమేష్ దంపతులు

# కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం..



విద్యుత్ స్తంభం అడుగు భాగంలో దెబ్బతిన్న దృశ్యం

**తలుపుల, అక్టోబర్ 5:**
మండల కేంద్రంలోని బలిజపేట రామాలయం వద్ద ఉన్న విద్యుత్ స్తంభం కూలడానికి సిద్దంగా ఉంది. దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన ఈ విద్యుత్ స్తంభం కింది వైపున చిలుము పట్టి దెబ్బతిన్నది. నిత్యం రామాలయం వద్ద జనం రద్దీ ఎక్కువగా ఉంటుందని ఎక్కడ స్తంభం కూలి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ వారి దృష్టి కి తీసుకెళిన సమస్య గురించి పట్టించుకోవడం లేదనీ టీడీపీ నాయకులు ఎద్దుల రాముడు వాపోయారు. ప్రమాదం జరగక ముందే దెబ్బతిన్న విద్యుత్ స్తంభం తొలగించి దాని స్థానంలో కొత్త విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.



బలిజపేట రామాలయం వద్ద విద్యుత్ స్తంభం దుస్థితి

# సమస్యలు పరిష్కరించాలంటూ ఫ్యాప్టో బైక్ ర్యాలీ

**చలో విజయవాడ విజయవంతం చేయండి ..**

**నంబులపూలకుంట, అక్టోబర్ 5:**
ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలంటూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆదివారం కదిరి పట్టణంలో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి ఏ ఒక్క సమస్య తీర్చలేదని, బోధనేతర పనులతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. నాలుగు డిఏలు పెండింగ్ లో ఉన్నాయని నూతన సంవత్సరం, సంక్రాంతి, దసరా, దీపావళి పండుగలకు ఉపాధ్యాయులకు ఎదురుచూపులు తప్పడం లేదని విమర్శించారు. రెండు సంవత్సరాల పైబడి పిఆర్ సి కళాతీతమైందని, వెంటనే పిఆర్ సి కమిషన్ ని నియమించి, 30% మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. 25 వేల కోట్ల దీర్ఘ కాలిక బకాయిల చెల్లింపులు తక్షణం విడతల వారీగా చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కారుణ్య నియామకాలు తక్షణం చేపట్టాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు 57 మెమో అమలు చేసి పాత పెన్షన్ విధానం క్రిందికి తీసుకురావాలని తెలిపారు. ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ గౌస్ లాజం, ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు బడా హరిప్రసాద్ రెడ్డి, షమీ ఉల్లా మాట్లాడుతూ ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి పదోన్నతులకు మార్గం సుగమం చేయాలని, మున్సిపల్ పాఠశాలలకు అర్బన్ ఎంఈఓ పోస్ట్ మంజూరు చేయాలని, ఎం టి ఎస్ ఉపాధ్యాయులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలు పెంచి , వారి సర్వీస్ ను క్రమబద్ధీకరించాలని తెలిపారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించి 20 డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 7వ తేదీ విజయవాడ కేంద్రంగా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఉద్యోగ సంఘాలతో చర్చించి విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.




మాట్లాడుతున్న జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి




కదిరి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఫ్యాప్టో నాయకులు, ఉపాధ్యాయులు



రాగులమ్మ గుడి వద్ద మండపం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దానం రెడ్డి పెద్దారెడ్డి కుటుంబ సభ్యులు

# రాగులమ్మ గుడి వద్ద మండపం నిర్మాణానికి భూమి పూజ

**నంబులపూలకుంట, అక్టోబర్ 5:**
మండల పరిధిలోని మరికొమ్మదిన్నె గ్రామంలో ఉన్న రాగులమ్మ గుడి వద్ద నూతనంగా మండపం నిర్మాణం చేపట్టడానికి ఆదివారం మర్రికొమ్మ దిన్నె గ్రామానికి చెందిన గ్రూప్ వన్ ఆఫీసర్ అసిస్టెంట్ కమీషనర్ స్టేట్ టాక్స్ అధికారి జ్ఞానానంద రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాగులమ్మ గుడి వద్ద మండపాన్ని నిర్మించడానికి తన తండ్రి ఆశయమని, తన తండ్రి దానం రెడ్డి పెద్దారెడ్డి జ్ఞాపకార్థం రాగులమ్మ గుడి వద్ద మండపం ఏర్పాటుకు తన సొంత నిధులతో నిర్మించనున్నట్లు జ్ఞానానంద రెడ్డి ఈ సందర్భంగా వివరించారు. మండపం నిర్మాణాన్ని తన సొంత నిధులతో మండపాన్ని నిర్మాణం చేపడుతున్నట్లు జ్ఞానానంద రెడ్డి తెలిపారు. అదేవిధంగా రాగులమ్మ గుడి వద్ద రానున్న రోజుల్లో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

మండపం నిర్మాణంతోపాటు తమ సొంత గ్రామమైన మర్రికొమ్మదిన్నెలో వృద్ధాశ్రమం కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి, వైసీపీ కన్వీనర్ రంగారెడ్డి, గ్రామ సర్పంచ్ భారతమ్మ, ఎంపీటీసీ తిమ్మారెడ్డి, తిరుమల నాయుడు,జవుకుల వెంకటేష్, తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



జ్యోతులను తీసుకెళ్తున్న మహిళలు

# వేడుకగా రంగనాథ స్వామి రథోత్సవం

**జ్యోతులు మోసిన భక్తులు..**

**అగళి, అక్టోబర్ 5:**
.మండలపరిధిలోని నరసంబూది గ్రామంలో దసరా ఉత్సవాలలో జ్యోతులు రథోత్సవంలో భాగంగా అర్చకులు ఆదివారం శ్రీ లక్ష్మీ రంగనాథ స్వామివారికి వేకువజామునే అభిషేకాలు, అర్చనలు, విశేష అలంకరణ,ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో మహిళలు ఉపవాస దీక్షలతో జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళ్లి స్వామివారికి అర్పించారు, అదేవిధంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రథోత్సవం కనుల పండుగగా నిర్వహించడం జరిగింది. శ్రీవారి దర్శనార్థం హాజరైన భక్తులకు ఆలయకమిటీవారు తీర్థప్రసాదాలు అందజేసారు. ఇక్కడ అనాధికాలంగా ప్రతిఏటా దసరా నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. భక్తులు శ్రీవారిని 10 రోజులపాటు వివిధ అలంకరణలో దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకొనేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

## కారు ఢీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**రొళ్ల, అక్టోబర్ 5:**
మండల పరిధిలోని కొడగారిగుట్ట కాలోని సమీపంలో 554 జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన కారు ప్రమాదంలో కొడగారిగుట్ట కాలనీకి చెందిన రామప్ప గాయపడ్డాడు. స్థానికులు అందించిన వివరాలిలా ఉన్నాయి.కొడగారిగుట్ట కాలోనికి చెందిన రామప్ప(55) పశువులకు మేత తీసుకొని రావడానికి పొలంకి వెళ్ళు తున్న సమయంలో మండలంలోని దాసప్పపాళ్యం గ్రామానికి చెందిన వసంత హెూట్టేబెట్టాలోని తన బంధువుల ఇంటికి కారులో వెళుతున్న సందర్భంలో జాతీయ రహదారిపై కాలి నడకన వెళుతున్న రామప్ప ను వెనక నుండి కారు ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయలైనాయి. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు మడకశిర ప్రభుత్వ ఆసుపత్రి తీసుకు వెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన రామప్ప

# ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

## కల్లుకుంటలో అంబేడ్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ.. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 5 :**
ప్రపంచ మేధావులలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అగ్రగణ్యుడని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండలి సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశ పాలనకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం దిక్సూచి వంటిందని ప్రశంసించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అంబేడ్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ నిబంధనల ప్రకారం పాలన కొనసాగించినప్పుడే అంబేడ్కర్ ఆత్మ శాంతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ బూత్ కమిటీ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు రవిచంద్రారెడ్డి, వైసీపీ రైతు విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, వైసీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి శివరామరెడ్డి, తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప, వైసీపీ ప్రచార విభాగం తాలూకా అధ్యక్షులు ముక్కరన్న, వైసీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొగ్గుల అర్లప్ప, గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్, వైసీపీ నాయకులు చిన్న వీరేష్, బోయ కడబూరి, పీకలబెట్ట మూకిరెడ్డి, బాపులదొడ్డి మహదేవ, నరసింగప్ప, విజయ్ కుమార్, అంబేడ్కర్ యూత్ నాయకులు రిషి, నాగరాజు, రాజు, కుమార్, ఇస్సాక్, ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్, యువరాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు శీను, అధిక సంఖ్యలో దళితులు పాల్గొన్నారు.


డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


కరపత్రాలను విడుదల చేస్తున్న వైసీపీ నాయకులు. అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే . ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న వైసీపీ నేత మూకిరెడ్డి . వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డిని సన్మానిస్తున్న వైసీపీ నేత సత్యనారాయణ గౌడ్


క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు

## శ్రీశైలంలో పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ

**శ్రీశైలం, అక్టోబర్ 5 :**
శ్రీశైలం మహా క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు దేశనలుమూలల నుండి తరలివచ్చారు. శ్రీశైలం చేరుకున్న భక్తులు పవిత్ర పాతాళ గంగలో పుణ్య స్నానాలు ఆచరించి శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకునేందుకు వేకువ జాము నుండే క్యూలైన్లో వేచి ఉన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆలయ అధికారులు ఆలయ వేళలో మార్పులు చేశారు. సుమారు 50 వేలకు మంది పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారని అంచనా.


క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు


హాజరైన స్వయం సేవకులు

## ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**పెద్దకడబూరు, అక్టోబర్ 5 :**
పెద్దకడబూరు గ్రామంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి దాదాపు 70 మందికి పైగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రచారక్ శేషు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా పంచ్ పరివర్తన విధి విధానాలను వివరించారు. ఇందులో కుటుంబ సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, పౌర విధులు, చట్టాల పాటింపు, సామాజిక సామరస్యత అనే విషయాలను క్లుప్తంగా వివరించారు. భారతీయ సమాజం సరైన మార్గంలో ప్రయాణం చేసేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలన్నారు. ముఖ్యంగా మొక్కలు నాటడం, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. స్వదేశీ ఉత్పత్తులను వాడినప్పుడే మనదేశ ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందన్నారు. దీని వలన మన దేశంలో కుటీర పరిశ్రమలు పెరిగి నిరుద్యోగంలేని దేశంగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల స్వయం సేవక్ సంఘ్ సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు

## ఆదోని జిల్లా కోసం పోరాటం

### ఆదోని జిల్లా సాధన జేఏసీ..

**ఆదోని, అక్టోబర్ 6:**
ఆదోని జిల్లా కోసం మున్సిపాలిటీలు, మండల పరిషత్ కార్యాలయాల,ు సర్పంచులు తమ తమ పరిధిలో తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదోని జిల్లా సాధన జేఏసీ కోరింది. ఆదోని జిల్లా సాధన జేఏసీ భవిష్యత్ కార్యచరణ సమావేశం ఆదివారం భీమాస్ హోటల్‌లోని జేఏసి కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ సలహాదారులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన వహించారు. కన్వీనర్లు నూర్ అహ్మద్ , పగడాల కోదండ, గౌరవ సలహాదారులు, మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్ జైన్, సీనియర్ నాయకులు నీలకంఠప్ప, ఆదినారాయణ రెడ్డి , వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. జేఏసీలో ఉన్న ప్రతి సంఘం సభ్యులు స్వచ్ఛందంగా తమతమ పరిధిలో ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి ప్రచారం చేయాలని,ు ప్రతి ఒక్క సంఘం నుంచి ఒకరిని కోకన్వీనర్‌గా సంఘం సభ్యులు ప్రతిపాదించాలన్నారు. ఆదోని జిల్లా ఆవశ్యకత గురించి ప్రతి ఇంటికి తెలియజేయాలిలని, జెండాలు, స్టిక్కర్లు, కరపత్రాలు వివిధ మార్గాల ద్వారా ప్రజలకు ఆదోని జిల్లా ఆవశ్యకత, లాభాల గురించి ప్రచారం చేసి అవగాహన కల్పించాలని తీర్మానించారు. తెలంగాణలోని గద్వాల జిల్లా కోసం పోరాడి ఆమరణ దీక్షలో కూర్చొని కోమాలోకి వెళ్లి మాట పడిపోయి కోలుకొన్న తెలంగాణ స్వకుళ సాలె సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామలే రామలింగేశ్వర రావు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరిలోనూ స్ఫూర్తి నింపింది. ప్రాణాలకు తెగించి గద్వాల జిల్లా సాధించిన పోరాట స్ఫూర్తితో తాము ఆదోని జిల్లాను సాధించుకుంటామని ప్రకటించారు. ఆదోని జిల్లా సాధన పోరాటానికి సహకారం అందించిన వారందరికీ జేఏసి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసింది. మహిళా సంఘం నాయకురాలు సుజ్ఞానమ్మని కో కన్వీనర్‌గా నియమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీరేష్, బిసి నాయకులు సాయిబాబా, కత్తి హనుమంతరావు, రిటైర్డ్ ఎమ్మార్వో షేక్ శావలి, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ సాకరే హరీష్ రిటైర్డ్ ఎమ్మార్వో బండారి రాజేశ్వర రావు, మఠం వీరభద్ర, ఇస్వి షేక్ శావలి,గంగపుత్ర సంఘం నాయకులు ప్రకాష్, దీపక్,శీన,విద్యార్థి సంఘాల నాయకులు డీయస్ ఎఫ్ ఉదయ్, ఆర్ యస్ పి యఫ్ బాలు, బిడియస్ యఫ్ రమేష్, పిడి యస్ యు సోమశేఖర్, యన్ జీఓస్ ఉషారాణి, మహిళా న్యాయ వాది లలిత, ఆదోని జిల్లా సమితి నరేంద్ర యాదవ్ ,పరమేష్, మానవహక్కుల వేదిక యుజి శ్రీనివాసులు, దళిత సంఘాల తరపున కుంకునూరు వీరేష్,జెబి రంగన్న , దివ్యాంగుల సంఘం వెంకటేష్, బి యస్ పి రామలింగ ఎమ్మిగనూరు నుంచి డాక్టర్ గణేష్,స్వామిదాస్, బతకన్న, టీచర్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న జేఏసీ నాయకులు

## రహదారుపై గుంతలకు డస్ట్‌తో మరమ్మతులు

**పెద్దకడబూరు, అక్టోబర్ 5 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివారుల్లో ఉన్న రాయల చెరువు పూర్తిగా నిండిపోయి కడగమ్మ ప్రధాన రహదారిపై ఉధృతంగా ప్రవహించింది. ప్రధాన రహదారి గుంతలమయంగా తయారయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనిని గమనించిన టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్, సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ, టీడీపీ నాయకులు శివ, చంద్రశేఖర్, రామాంజనేయులు, భద్రి సొంత నిధులతో ఆదివారం రహదారిలోని గుంతలకు డస్ట్ తో మరమ్మతులు చేపట్టారు. చిన్నతుంబళం నుంచి మాధవరం క్రాస్ రోడ్డు వరకు గుంతలకు డస్ట్ వేసి మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గుంతలకు మరమ్మతులు చేస్తున్న టీడీపీ నాయకులు


భారీ వర్షాలకు రహదారిలో పడిన గుంతలకు సొంత నిధులతో డస్ట్ వేసి మరమ్మతులు చేస్తున్న టీడీపీ నాయకులు

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

## సీఎం, డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం

**పెద్దకడబూరు, అక్టోబర్ 5 :**
ఆటో డ్రైవర్ల సేవా పథకం కింద కూటమి ప్రభుత్వం ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు అండగా నిలిచిందని టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు వీరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సేవా పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కారణంగా నష్టపోతున్న ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు ఆర్థిక సహాయం చేయడం శుభ పరిణామమన్నారు. ఎన్నికల హామీలలో ఈ పథకం లేకపోయినా ఆటో డ్రైవర్లకు భరోసా ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక అడుగు ముందుకేసి ఏడాది ఒకసారి రూ. 15 వేలు నేరుగా బ్యాంక్ ఖాతాకు జమ చేస్తారని తెలిపారు. చంద్రబాబుతోనే సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకడబూరు సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, టీడీపీ సీనియర్ నాయకులు సిద్ధప్ప గౌడ్, సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ, టీడీపీ నాయకులు శివ, చంద్రశేఖర్, రామాంజనేయులు, భద్రి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి


సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

## కల్లుకుంట సమస్యలు పరిష్కరించాలి


**పెద్దకడబూరు, అక్టోబర్ 5 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాలంటూ ఆదివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ షాబీర్ బాషా, ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ పటేల్ వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఇస్మాయిల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆట స్థలం లేకపోవడంతో పిల్లలు ఆటలు ఆడుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఉర్దూ పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పిల్లలు ఉపాధ్యాయుల అదుపులో వుండలేక పోతున్నారన్నారు. పాఠశాలకు సమీపంలో కాలవ ప్రవహిస్తుండడంతో ఏదైన జరిగితే ప్రజలు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామంలో దాదాపు 80 శాతం ప్రజలు చదువుకున్న వారు ఉన్నారని, వారికి చదువుకోవడానికి రీడింగ్ రూము ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు నాయకులు స్పందించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి షేక్షావలి, మండల అధ్యక్షులు హజరత్ భాష, గౌస్ భాషా, హుస్సేన్ బాష, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు షేక్ మహ్మద్ ఉసేన్, సహాయ కార్యదర్శి అల్లా బకాష్, దావూద్ అలీ, గౌస్ బాష, ఏఐవైఎఫ్ శాఖ కార్యదర్శి షేక్ రోషన్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.


సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు

# రాయల చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

## చిన్న పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**పెద్దకడబూరు, అక్టోబర్ 5 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామ శివారుల్లో ఉన్న రాయల చెరువును మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదివారం వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షులు కేపీ యల్లప్ప ఆధ్వర్యంలో పరిశీలించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రాయల చెరువు నిండి కుండలా మారి కడగమ్మ వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి రాయల చెరువు కడగమ్మును పరిశీలించి అక్కడి పరిస్థితి అక్కడి వైసీపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాలకు రాయల చెరువు నిండి కుండలా మారిందని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరి ముఖ్యంగా చిన్న పిల్లలను చెరువు వైపు పంపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే రాయల చెరువు కాపలాదారులు సైతం చెరువు గట్టు వెంబడి ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు సైతం రాయల చెరువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బ్రహ్మయ్య, బొడ్డన్న, లింగన్న గౌడ్, సోమప్ప ధని, బోయ కడబూరి, చౌళ్ల లక్ష్మన్న, రాముడు, నరసింహాచారి, కురువ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


రాయల చెరువు కడగమ్మ వద్ద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


రాయల చెరువు వద్ద పరిస్థితులను ఎమ్మెల్యేకు వివరిస్తున్న వైసీపీ నేత కేపీ యల్లప్ప. రాయల చెరువు కడగమ్మ వద్ద వైసీపీ నాయకులు

# ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం దసరా కానుక

**కార్మికవర్గాలకు అండగా తెలుగుదేశం ..**
**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి..**



**బద్వేల్, అక్టోబర్ 5:**
కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందని సీఎం నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఆటో డ్రైవర్లకు అండగా నిలవడానికి కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఉమ్మడి కడప జిల్లా డీసీసీబ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం "ఆటో డ్రైవర్ల సేవలో " కార్యక్రమ ర్యాలీని అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చెమ్మర్తి జగన్మోహన్ రాజుతో కలిసి తాను జెండా ఊపి ప్రారంభోత్సవం చేశానని అలాగే ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వజ్రం ఫంక్షన్ హాల్ వరకు సాగింది. అనంతరం వజ్రం ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నట్లు తెలియజేశారు.ఎన్నికల హామీలో లేని ఈ పథకాన్ని అమలు చేసి ఆటో డ్రైవర్లకు దసరా కానుక అందజేశారని తెలిపారు.దసరా పండుగ కానుకగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేయనుందని, ఇందుకోసం ప్రభుత్వం రూ.435 కోట్లు విడుదల చేసినట్లు ప్రకటించింది. తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచే కార్మికుల పక్షాన నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోం దని తెలిపారు. కార్మికుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అసంఘటిత రంగంలోని ఆటో డ్రైవర్లను ప్రోత్సహించేందుకు రూ.15 వేల ఆర్థిక సాయం అందజేయడం సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం అని మంచూరు పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. అప్పుడు గుంతల రోడ్లు, పోలీసు కేసులు, వైసీపీ నేతల బెదిరింపులతో ఆటో డ్రైవర్లు బెంబేలెత్తి పోయారు. అయితే ఇప్పుడు పరిస్థితులు మారాయి. కూటమి ప్రభుత్వం రూ.1400 కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేసింది అని ఎమ్మెల్యే వివ రించారు. గత ప్రభుత్వంలో రూ.10 వేల చొప్పున మాత్రమే ఇచ్చిన చోట, కూటమి ప్రభుత్వం రూ.15 వేలు అందజేయడం గమనార్హ మని ఆయన అన్నారు. జగన్ ప్రభుత్వం రూ.260 కోట్లు ఖర్చు చేస్తే, మా ప్రభుత్వం రూ.435 కోట్లు వెచ్చిం చింది. ఇది ఆటో డ్రైవర్ల కుటుంబాలకు భరోసా కూడా అని సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతిరోజూ వేలాది మందిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చు తున్నారని ఆయన తెలిపారు. వారి వాహనాల రిపేర్లు, మెయింటెనెన్స్, కుటుంబ అవసరాల కోసం ఈ సాయం చాలా ఉపయుక్తం అవుతుందన్నారు

# మొక్కలు నాటి పరిరక్షణ చర్యలు చేపట్టాలి

**హిరమండలం , అక్టోబర్ 5:**
హిరమండలం శ్రీ సత్యసాయి సేవా సంస్థల సౌజన్యంతో వివిధ రకాల మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేశారు.చిన్న కోరాడ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు గుడ్ల శ్రీనివాస రావు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. అలాగే ప్రేమ సాయి వృద్ధాశ్రమం ఆవరణ లో ఆశ్రమం గౌరవ అధ్యక్షులు ఎ.వి.సురేష్ మొక్కలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థ మొక్కల పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు.మొక్కలను నాటి పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.హిరమండలం సత్య సాయి సేవా సంస్థల జోనల్ కన్వీనర్ బెహరా సురేష్ మాట్లాడుతూ బాబా శత జయంతి వేడుకలు భాగం గా 800 మొక్కలు పాఠశాలలకు పంపిణీ చేసి నాటించడం జరుగుతుందని చెప్పారు .ఈ కార్యక్రమంలో హిరమండలం -2 ఎంపీటీసీ తట్ల.శంకర్రావు ఉపాధ్యాయులు కైవాడ.గిరి ఆశ్రమ మేనేజర్ కె నరసింహమూర్తి, సభ్యులు కెవి రమణ మూర్తి, సత్య సాయి సేవ సమితి కన్వీనర్ ఊన్న.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు..**



**రామకుప్పం, అక్టోబర్ 5:**
కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు అండగా నిలిచి సంవత్సరానికి 15 వేల రూపాయలు చొప్పున అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.90 లక్షలు మంది ఆటో డ్రైవర్లకు 435 కోట్ల రూపాయలు విడుదల చేశారు. వైసీపీ ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లు రోడ్డు ఎక్కాలంటే భయపడాల్సిన పరిస్థితి. గుంతల రోడ్డు, పోలీసులు కేసులు ఒకవైపు, వైసీపీ నేతలు బెదిరింపులు, దౌర్జన్యం అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రూ:1400 కోట్లు ఖర్చు చేసి గుంతలు రహదారులకు మరమ్మతులు పూర్తి చేశారు. గత ప్రభుత్వంలో మాదిరిగా ఆటో డ్రైవర్లకు సమస్యలు లేకుండా రోడ్డు టాక్స్ లేకుండా చేసింది. వాహన మిత్ర రూ:10 వేల ఇచ్చి ఏడాదికి రూ:20 వేల దోపిడీ చేసిన ఘనత వైసిపికే దక్కిందన్నారు. 15 నెలల్లో కూటమి పాలలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేయడంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటికే ఏడు కోట్ల మహిళలకు ఉచిత ప్రయాణం చేసి మహిళలకు రూ:3 వందల కోట్లు ఆదా చేసిందన్నారు.

# కక్షలు వీడి ప్రశాంతంగా జీవించండి

**గరిశనపల్లిలో గ్రామసభ ..**
**ధర్మవరం డిఎస్పి**
**హేమంత్ కుమార్ ..**

**బత్తలపల్లి, అక్టోబర్ 5:**
గ్రామాల్లో కక్షలు, కార్పన్యాలకు తావి వ్వకుండా ప్రశాంతంగా జీవించాలని ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ సూచించారు.ఆదివారం రాత్రి బత్తలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన గరిశనపల్లి లో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి హేమంత్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి కక్షలు పెట్టుకోవద్దని ఫ్యాక్షన్ కు దూరంగా ఉండాలని,గ్రామం ప్రశాంత వాతావరణం లో జీవించాలని సూచించారు. ఫ్యాక్షన్ వలన కుటుంబం ఆర్థికంగా దెబ్బతిని తద్వారా కుటుంబం, గ్రామ అభివృద్ధి కోల్పోవడం జరుగుతుందని కావున ఫ్యాక్షన్ కు స్వస్తి పలకాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాలపైన ఎస్సీ,ఎస్టీ చట్టాల పైన మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పైన, పోక్సో కేసులపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి హేమంత్ కుమార్ తో పాటు బత్తలపల్లి ఎస్సై సోమశేఖర్ విలేజ్ కానిస్టేబుల్ పెద్దన్న స్థానిక పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


గరిశనపల్లిలో గ్రామసభ నిర్వహించి గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్

# కొడుకు కాదు.. కాలయముడు..!

**డబ్బు పంపలేదని**
**తల్లిని కడతేర్చిన కసాయి..**
**తండ్రిని గదిలో బంధించి..**
**మాతృమూర్తి గొంతుకోసిన కొడుకు..**
**ప్రొద్దుటూరులో ఘటన..**

**ప్రొద్దుటూరు( అక్టోబర్ 5**
మనుషుల్లో మానవత్వం రాను రానూ కనిపించకుండా పోతోంది. కొందరు మానవత్వం మరచి మానవ మృగాలుగా మారిపోతున్నారు. జల్సాలకు అలవాటు పడి తాము మనుషులమని మరచి మృగాలుగా వ్యవహరిస్తున్నారు. క్షణికావేశంలో తల్లిదండ్రులను కూడా హతమారుస్తున్నారు. డబ్బు పంపలేదనే కోపంతో అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకే కన్న తల్లిని గొంతుకోసి హత్యచేసిన ఘటన ఆదివారం ప్రొద్దుటూరులో చోటుచేసుకుంది. డబ్బు పంపకుంటే కొడుకు ఇంటికి వస్తాడనుకుంది పాపం ఆ తల్లి. అయితే ఆ ఆలోచన తోనే కుమారుని ఆగ్రహానికి ఆమె బలైంది. ప్రొద్దుటూరు మండలంలోని శ్రీరాంనగర్ లో ఉప్పలూరు లక్ష్మీదేవి (51)ని ఆమె కుమారుడు యశ్వంత్రెడ్డి కత్తితో గొంతుకోసి హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముచ్చుగుంట్ల విజయభాస్కర్రెడ్డి, ఉప్పలూరు లక్ష్మీదేవిలు పట్టణంలోని శ్రీరాంనగర్ లో నివాసం ఉంటున్నారు. వీరికి యశ్వంత్ రెడ్డి అనే కుమారుడు ఉన్నాడు. లక్ష్మీదేవి ప్రొద్దుటూరు మండలంలోని ఈశ్వరరెడ్డినగర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్నారు. విజయభాస్కరరెడ్డి గతంలో బార్లో పని చేసేవాడు. యశ్వంత్ రెడ్డి చెన్నైలోని సత్యభామ ఇంజినీరింగ్ కాలేజీలో మూడేళ్ల క్రితం బిటెక్ పూర్తి చేశాడు. చదువు పూర్తి అయిన వెంటనే ఉద్యోగ అన్వేషణ కోసం హైదరాబాద్ కు వెళ్లిపోయాడు. జూబ్లీహిల్స్ లోని హాస్టల్లో ఉంటూ కోచింగ్ తీసుకుంటున్నాడు. హాస్టల్, కోచింగ్ ఫీజులతో పాటు ఖర్చుల నిమిత్తం లక్ష్మీదేవి ప్రతినెలా అతనికి డబ్బు పంపేవారు.ఇంటికి రమ్మని ప్రాధేయపడ్డా వచ్చేవాడు కాదు.


పోలీసు అదుపులో నిందితుడు జస్వంత్

హైదరాబాద్లో ఉన్న యశ్వంత్ రెడ్డిని అప్పుడప్పుడు ఇంటికి రమ్మని తల్లిదండ్రులు పిలిచినా వచ్చేవాడు కాదు. బంధువుల పెళ్లిళ్లు, పండుగలకు ప్రొద్దుటూరుకు వచ్చేవాడు కాదని సన్నిహితులు చెబుతున్నారు.. యశ్వంత్ రెడ్డికి సినిమాల్లో నటించాలనే కోరిక పుట్టిందని, కొన్ని రోజుల నుంచి ఆ దిశగా ప్రయత్నాలు చేసేవాడని, సన్నిహిత వర్గాల సమాచారం కొన్ని నెలల క్రితం బంధువులు, కుటుంబ సభ్యులు హైదరాబాద్ కు వెళ్లి యశ్వంత్ రెడ్డిని కారులో బలవంతంగా ప్రొద్దుటూరుకు తీసుకొని వచ్చారు. ఆరోగ్యం సరిగా లేదని భావించిన తల్లిదండ్రులు అతనికి నాటు మందు కూడా తినిపించారు. రెండు నెలల పాటు ఇంటి వద్ద ఉన్న యశ్వంత్ రెడ్డి తల్లిదండ్రులకు నచ్చచెప్పి మళ్లీ హైదరాబాద్ కు వెళ్లిపోయాడు.



డబ్బు పంపకుంటే కొడుకు ఇంటికి వస్తాడని..ఇటీవల అనేక సార్లు కుమారుడిని ఇంటికి రమ్మని తల్లిదండ్రులు ఫోన్ చేశారు. అయినా అతను రాలేదు. దసరా పండుగకు రావాలని తల్లి ప్రాధేయపడినా అతను వినిపించుకోలేదు. ఇటీవల యశ్వంత్ రెడ్డి తల్లికి ఫోన్ చేసి హాస్టల్ ఫీజుతో పాటు తన ఖర్చులకు డబ్బు పంపించాలని అడిగాడు. అయినా ఆమె పంపించలేదు. ప్రొద్దుటూరుకు వస్తే ఇస్తానని లక్ష్మీదేవి చెప్పినట్లు బంధువులు చెబుతున్నారు. డబ్బు పంపకుంటే కుమారుడు ప్రొద్దుటూరుకు వస్తాడని తల్లిదండ్రులు భావించారు. ఆదివారం ఉదయాన్నే అతను హైదరాబాద్ నుంచి ప్రొద్దుటూరుకు వచ్చాడు. అప్పటికి లక్ష్మీదేవి వంటగదిలో ఉన్నారు. నేరుగా వంట గదిలోకి వెళ్లిన యశ్వంత్ రెడ్డి తల్లితో గొడవపడ్డాడు. తండ్రి విజయభాస్కర్ రెడ్డి బెడ్రూంలో స్నానం చేస్తుండగా గది తలుపులు మూసి గొళ్లెం పెట్టాడు. ఈ క్రమంలోనేవంటగదిలో ఉన్న కూరగాయలు కోసే కత్తి తీసుకొని లక్ష్మీదేవి గొంతుకోశాడు. ఆమె రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతూ ఉండగా ఈడ్చుకొని వెళ్లి వరండాలో పడేశాడు. తర్వాత స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వన్ టౌన్ సీఐ తిమ్మారెడ్డి, త్రీ టౌన్ సీఐ వేణుగోపాల్ లు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బెడ్ రూం తలుపులు తీయడంతో తండ్రి విజయభాస్కర్ రెడ్డి బయటికి వచ్చాడు. జరిగిన ఘటనపై స్థానికులను విచారించారు. మృతురాలి భర్త విజయభాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ పోలీసులు తెలిపారు. యశ్వంత్ రెడ్డికి మానసిక స్థితి బాగాలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. యశ్వంత్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జరిగిన ఘటనపై అతన్ని విచారణ చేస్తున్నారు.


రక్తపు మడుగులో పడిఉన్న లక్ష్మి

# సీడ్ అగ్రిమెంట్ ఇచ్చే కంపెనీలనే అనుమతించాలి

**వ్యవసాయ అధికారులకు**
**రైతుల వినతి ..**

**దువ్వూరు, అక్టోబర్ 5**
సీడీ అగ్రిమెంట్ ఇచ్చే కంపెనీలకు మాత్రమే అనుమతించాలని రైతులు కోరుతున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో వ్యవసాయంపై జీవనాధారం సాగిస్తున్నారు. ఇదే అదునుగా విత్తన కంపెనీ వారికి ఆసరాగా నిలయంగా మారింది. గత పది సంవత్సరాల నుండి దువ్వూరు మండలంలో హైబ్రిడ్ జొన్న, మొక్కజొన్న కంపెనీ ప్రతినిధులు, ఆర్గనైజర్లు రైతులను మోసగిస్తూనే ఉన్నారు.అయితే ఇక్కడ వ్యవసాయ అధికారులు కానీ రైతులు కానీ ఆ విత్తన కంపెనీలపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వారి పై చర్యలు శూన్యం. విత్తన కంపెనీ లపై చర్యలు తీసుకునేందుకు రైతుల వద్ద అగ్రిమెంట్లు ఉండవు, కంపెనీలు రైతులకు కల్లబొల్లి మాటలు చెప్పి ఎకరాకు నష్టపరిహారం 60,000 రూపాయలు ఇస్తాం,రూ 70,000 వేలు ఇస్తాం అంటూ రైతులకు ఎర్ర చూపి విత్తనాలను అంటగడతారు. రైతులకు విత్తన కంపెనీల నుండికానీ, అటు ఆర్గనైజర్ల ద్వారా రైతులకు ఎలాంటి అగ్రిమెంట్లు ఉండవు. కేవలం మాటల హామీలతో జరుగుతూ పోతున్నవి మండలంలో గత పది సంవత్సరాల నుండి ఇదే తంతు నడుస్తున్నప్పటికీ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు హైబ్రిడ్ కంపెనీల పై చర్యలు తీసుకోకపోవడంతో, ఆ కంపెనీ వారు మరలా


గత సంవత్సరం గింజలు లేక తాలుపోయి దెబ్బతిన్న హైటెక్ జొన్న కంకి

మరలా సంవత్సరం ఇలా పునరావతం కావు. ఈ విత్తన కంపెనీలపై వ్యవసాయ శాఖ మౌనం ఎందుకో అని రైతన్నలు వాపోతున్నారు. గత సంవత్సరం సెప్టెంబర్, అక్టోబర్ నెలలో మొక్కజొన్న కంపెనీలు ఎకరాకు పంట పండిన, పంట రాకపోయినా ఎకరాకు 60 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని దాదాపు రెండు వేల ఎకరాల లో పంటలు సాగు చేశారు. హైటెక్ హైబ్రిడ్ జొన్న కంపెనీ వారు క్వింటాలకు 6,000 రూపాయల చొప్పున ఎకరాకు 20 కింటాలు అవుతాయని, కానీ పక్షంలో 60 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తామని కంపెనీ ప్రతినిధులు,ఆర్గనైజర్లు రైతుల చేత పంటను సాగు చేయించారు. పంట నూర్పిడి అయ్యేసరికి మొక్కజొన్న ఒకటన్ను పంట చేతికి వచ్చింది. హైబ్రిడ్ జొన్న ఎనిమిది కింటాల నుండి 10 కింటాల వరకు పంట చేతికి వచ్చేది .రైతన్నలు కంపెనీలు చెప్పిన హామీల మేరకు డబ్బులు చెల్లించమని అడగగా వాళ్ళు ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. ఎకరాకు 45,000 రూపాయల చొప్పున నష్టపరిహారం పంట తీసుకెళ్లిన 6 నెలలకు చెల్లించారు. ఏది ఏమైనాప్పటికీ అటు కంపెనీ ప్రతినిధులు ఆర్గనైజర్లు ఇద్దరు కలిసి ఆరుకాలం కష్టించిన రైతన్నకు ఫలితం దక్కకపోయినా , వారికి మాత్రం లక్షలాది రూపాయలు వరముల కలిసి వస్తున్నాయి. ఇప్పటికైనా అటు ప్రభుత్వము కానీ ఉన్నతాధికారులు కానీ ఇలాంటి అనుమతులు లేని హైబ్రిడ్ విత్తనాల కంపెనీ పైన ఆగడాలను పల్లెల్లోనికి రాకుండా అడ్డుకట్ట వేస్తే రైతులు మరో ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపుతారని పలువురి రైతుల అభిప్రాయం. అలాగే ఇలాంటి హైబ్రిడ్ కంపెనీల చేతులలో రైతులు మోసపోకుండా ఉంటారని పలువురి మేధావుల అభిప్రాయం. ఏది ఏమైనప్పటికీ ఇలాంటి హైబ్రిడ్ కంపెనీలు ఈ సంవత్సరం అడ్డుకట్ట వేస్తారో లేక ప్రతి సంవత్సరంలాగే జరుగుతున్న తంతు ఉంటుందో వేచి చూద్దాం.

# కృష్ణా జలాలకు జలహారతి నేడు

*మడకశిర మండల పార్టీ కన్వీనర్ నాగరాజు ..*

**రోళ్ల, అక్టోబర్ 5**
మడకశిర మండలం, మణురు గ్రామ చెరువు నందు కృష్ణా జలాలకు ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి చేపట్టబోయే "జలహారతి" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మడకశిర మండల పార్టీ కన్వీనర్ నాగరాజు పిలుపునిచ్చారు. హంద్రీనీవా ప్రాజెక్టు లో భాగంగా గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర బ్రాంచ్ కెనాల్ ద్వారా కృష్ణా జలాలు గతంలో ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటి ప్రాధాన్యతగా మడకశిర నియోజకవర్గానికి నీళ్లు చేరుతున్నా సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు మడకశిర మండలం, మనూరు చెరువు వద్ద మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్.రాజు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా "జల హారతి" నిర్వహిస్తుండడం చాలా శుభ పరిణామమన్నారు. ఈ బృహత్ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం లోని ప్రజలు, రైతులు, మహిళలు, తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా ఆర్.ఎస్.ఎస్. శతాబ్ది ఉత్సవాలు

**అమరాపురం అక్టోబర్ 5:**
అమరాపురంలో ఆర్. ఎస్. ఎస్. శతాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ధ్వజారోహణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు డాక్టర్ సుగురు తిప్పేస్వామి, శ్రీ సత్య సాయి జిల్లా సంఘచాలక్ రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘచాలక్ రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ సంస్థను స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జయంతోత్సవం జరుపుకుంటున్నామని శ్రీ సత్య సాయి జిల్లా సంఘచాలక్ రామాంజనేయులు అన్నారు. దేశ సేవ కోసం తమ పనులు వదులుకొని పనిచేస్తున్నామన్నారు.



అమరాపురం బిజెపి మండల కన్వీనర్ మంజునాథ్



మాట్లాడుతున్న శ్రీ సత్యసాయి జిల్లా సంఘచాలక్ ఎస్. రామాంజనేయులు . ముఖ్య అతిథి డాక్టర్ సూగూరు తిప్పేస్వామి

దేశంలో 45 లక్షల మంది స్వయం సేవకులు పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ దేశం కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ఉండి దేశాన్ని కాపాడుకోవాలని సూచించారు. సేవలు చేయాలన్నారు. ఇక్కడ కులమత బేధం లేదన్నారు. కేవలం మనమంతా భారతీయులమన్నారు. స్వామి వివేకానంద, శంకరాచార్య, రామానుజాచార్య, రామకృష్ణ పరమహంస, డాక్టర్ హెగ్డేవార్ తదితరులు హిందువుల ఐక్యత కోసం పనిచేశారని గుర్తు చేశారు. దేశంలో లక్ష గ్రామాలలో నిర్వహణ జరుగుతోంది స్వయం సేవకులు నిర్భయ రామంగా సేవాభావంతో సమాజాన్ని చైతన్య పరుస్తూ మన సంస్కృతి ధర్మాన్ని రక్షించడం కోసం సంఘం కృషి చేస్తుందన్నారు. ఈ విజయదశమి అందరికీ విజయం చేకూరాలని ,. ఆర్.ఎస్.ఎస్. ను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస్. ద్వి ఖండ వ్యవస్థ ప్రముఖ నాగభూషణ్, అమరాపురం ఖండ సంఘ చాలక్ బా లాజీరావు, శ్రీ సత్య సాయి జిల్లా సేవా ప్రముఖ లింగేష్, అమరాపురం బిజెపి మండల కన్వీనర్ మంజునాథ్. వివిధ గ్రామాల నుంచి వచ్చిన స్వయం సేవకులు పాల్గొన్నారు.




ధ్వజారోహణం చేస్తున్న దృశ్యం. పూజ చేస్తున్న స్వయం సేవకులు. వ్యాయామ యోగ్ చేస్తున్న స్వయం సేవకులు

# 7న వాల్మీకి జయంతి వేడుకలు

## వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు..

, అక్టోబర్ 5:



వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని నెల్లూరు కలెక్టర్ ఆఫీస్ వద్ద గల తిక్కన భవన్లో 7వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుందని వాల్మీకి బోయ సంఘ జిల్లా అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లాడుతూ వాల్మీకి రామాయణాన్ని 23 వేల శ్లోకాలతో, ఏడు ఖండాలతో రచించాడని,మనిషి యొక్క జీవితాన్ని సంస్కరించగల మహాకావ్యం రామాయణం.మనిషి జీవితాల్లో అమ్మానాన్నల అభిమానం, అన్నదమ్ముల అనుబంధం భార్యాభర్తల సంబంధం,గురుభక్తి, స్నేహ ఫలం స్నేహ ఫలం ధర్మబలం,ధర్మబలం, వినయంతోవదగడం,ఎదగడం, ఇలా జీవితం లో జరిగే విషయాలను రామాయణంలో పొందుపరిచారు. అంతేకాక ప్రపంచ సాహిత్యంలోనే రామాయణం ఒక ఆది కావ్యమని, రామాయణాన్ని రచించిన వాల్మీకి ఆదికవిగా కీర్తి ప్రతిష్టలు పొందాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు,వాల్మీకి సంఘ కుటుంబ సభ్యులు,అన్ని కుల సంఘ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమసభ్యులు వాల్మీకి బోయ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఎమ్.వెంకటేశ్వర్లు,శివరామయ్య, ప్రధాన కార్యదర్శి బి కోటయ్య ప్రధాన కార్యదర్శి బి కోటయ్య,ఎన్.వెంకట్రావు, తిరుపాలు, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత పరిరక్షణ కోసం అధ్యయన యాత్ర

నెల్లూరు, అక్టోబర్ 5:

చేనేత పరిరక్షణ మరియు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేనేత అధ్యయన యాత్ర నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఆదివారం నెల్లూరురూరల్ మండలంలోని ములుమూడి, సౌత్ మోపూరు, పొదలకూరు మండలంలోని తాటిపర్తి గ్రామం మీదుగా ఈ యాత్ర కొనసాగింది. ఈ అధ్యయన యాత్ర లో భాగంగా చేనేతలు పడుతున్న కష్టాల పరిరక్షణ కోసం చేపట్టాల్సిన చర్యలు, సలహాలు, సూచనలను చేనేత కుటుంబాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ చేనేతలకు గత పదేళ్లుగా రూ.127.85కోట్ల బకాయిలు ప్రభుత్వం నుండి రావాల్సి ఉందన్నారు. ఈ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించి చేనేత కార్మికులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాబోవు బడ్జెట్లలో చేనేతల కోసం రెండు వేల కోట్లు కేటాయించాలని చేనేత కార్మికులు, చేనేత నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. చేనేత సహకార సంఘాలకు వెంటనే పాలకవర్గాలను నియమించాలని కోరారు.

ఆర్టికల్ 43 ప్రకారం చేనేతపై విధించిన జీఎస్టీ ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజల హరి, చేనేత నాయకులు ఆకురాతి లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.




పలు గ్రామాల్లో కొనసాగిన చేనేత అధ్యయన యాత్ర

# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీమంత్రి ప్రసన్న

నెల్లూరు, అక్టోబర్ 5 :

విడవలూరు మండలం,వరిణి పంచాయతీ లోని వీరారెడ్డి పాలెం కి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు బండ్ల వెంకయ్య, బండ్ల స్రవంతిల నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి మరియు స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



దంపతులకు పూలబొకే అందజేస్తున్న మాజీ మంత్రి నలపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి

# చలో విజయవాడ జయప్రదం చేయండి

## ఫ్యాక్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టెటి రమేష్..

నెల్లూరు, అక్టోబర్ 5:

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కొరకు ఫ్యాక్టో రాష్ట్ర శాఖ ఏడో తేదీన జరుపతలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టెటి రమేష్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరు నగరం లో ఏబీయం కాంపౌండ్ నుండి,అంబేద్కర్ కూడలి వరకు ఫ్యాప్టో నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో ఫ్యాక్టో చైర్మన్. మధుసూదన అధ్యక్షతన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా 12వ పి.ఆర్.సిని విడుదల చేయాలని, బకాయిలను వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగుల పెన్షన్ బకాయిలు ఇవ్వాలని, మెమో 57 అమలు చేయాలని,ఓపీఎస్ పునరుద్ధరించాలని తదితర డిమాండ్లతో ఏడో తేదీన విజయవాడలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా కార్యక్రమం జరుగుతుందని దానికి వేలాదిగా ఉపాధ్యాయులు నెల్లూరు జిల్లా నుండి వెళ్లాలని కోరారు. ఫ్యాక్టో సెక్రటరీ జనరల్ జావిద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో చైర్మన్ మధుసూదనరావు,సెక్రటరీ జనరల్ జావీద్,కో చైర్మన్ లు మురళీకృష్ణ, మాస ప్రసాద్, మాధవ, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ శేషులు,నరసింహం,హాజరత్, పిచ్చిబాబు, నాయకులు, వందలాది మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు




మాట్లాడుతున్న ఫ్యాక్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టెటి రమేష్

# ఉద్రిక్తంగా మారిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసన

నెల్లూరు, అక్టోబర్ 5:

నెల్లూరు జిల్లా వ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఆదివారం నెల్లూరు నగరంలోని విఆర్సి సెంటర్ నుండి ర్యాలీగా బారాషాహిద్ దర్గా వద్దకు వెళ్లి ప్రభుత్వం బుద్ధి మారాలని రొట్టె మార్చుకోవాలని నిర్ణయించారు, కానీ సచివాలయ ఉద్యోగులను టౌన్ హాల్ వద్ద పోలీసులు అడ్డుకుని ర్యాలీలకు అనుమతి లేదని హెచ్చరించడంతో సచివాలయ ఉద్యోగులు విఆర్ స్కూల్ గేటు వద్దే బైఠాయించారు, దీంతో అక్కడ కొంచెం ఉద్రిక్త నెలకొంది వెంటనే భారీగా పోలీసులు అక్కడ చేరుకున్నారు. వారిని ఎక్కడ సమావేశం జరగనీయకుండా వారి ప్రదర్శన జరగకుండా అడ్డుకోవడంతో సచివాలయం ఉద్యోగస్తులు విఆర్ కళాశాల వద్దకు చేరుకొని అక్కడ బైఠాయించి తమ నిరసనను తెలియజేశారు. కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు రాష్ట్రం లో వాలంటీర్లు చేయాల్సిన పనులను కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు అప్పచెప్పిందని సర్వేల పేరుతో ఉద్యోగులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తోంది. ఇంటింటి సర్వే నుంచి మాకు విముక్తి కల్పించాలి' అని గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు డిమాండ్ చేశారు. అనంతరంఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ అక్కడి నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేరుకొని తమ నిరసనను తెలియజేయాలని ప్రయత్నించిన పోలీసులు యొక్క అనుమతి లేదని ప్రస్తుతం నగరంలో 30 ఆక్ట్ అమలులో ఉన్నదని కనుక ప్రదర్శన జరిపేందుకు అనుమతి లేదని చెప్పడంతో కొంత పరిస్థితులు నెలకొన్నాయి. దీనితో వారు జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు వి ఆర్ కళాశాల మైదానం వద్ద బైఠాయించి ధర్నా చేశారు.



విఆర్ కళాశాల వద్ద బైఠాయించి నిరసన తెలిపిన సచివాలయం ఉద్యోగస్తులు

### సచివాలయం ఉద్యోగులు పోరాటానికి మద్దతు..

సచివాలయం ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి యువజన విద్యార్థి సంఘాలు తమ మద్దతును ప్రకటించాయి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ షరీఫ్ లు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగస్తులు చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వీరిపై ఒత్తిడి తగ్గించి అవసరమైనటువంటి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం వాలంటీర్లు తిరిగి విధులలో చేర్చుకొనడంతో ఈ ఉద్యోగస్తుల యొక్క పని భారం తగ్గుతుందని తద్వారా వాలంటీర్లకు కూడా ఎన్నికల హామీలు ఇచ్చిన ప్రకారము వెంటనే వాలంటీర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు

# నరాల వ్యాధిపై అవగాహన కలిగిఉండాలి

## చిన్నపిల్లల మెదడు, నరముల వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. మహేష్..

నెల్లూరు, అక్టోబర్ 5:

మెదడు, వెన్నుపూస, నరముల వ్యాధులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెన్నై కంచి కామకోటి చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్ చిన్నపిల్లల మెదడు, నరాల వైద్య నిపుణులు డాక్టర్ యన్.మహేష్ అన్నారు. ఆదివారం, పొగతోటలోని రిచ్ హాస్పిటల్ సమావేశ మందిరము నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ప్రపంచ మెనంజైటీస్ అవగాహన దినోత్సవం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎన్. మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24వ తేదీన జరుపుకుంటారని, అయితే 2022 లో ఈతేదీని అక్టోబర్ 5 కు మార్చారని అన్నారు. మెదడు వెన్నుపాము చుట్టూఉన్న రక్షిత పొరలు ఎర్రబడినవాపునే మెనంజైటీస్ వ్యాధి అంటారని, దీని గురించి అవగాహన పెంచడానికి ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు.1805 లో జెనీవా లో 'గ్యాస్ పోర్డు వియుస్సీ' మరియు ఆండ్రీమాథ్యే, మసాచుసెట్స్ లోని ఎలీసానార్త్ తో కలిసి మెనంజైటీస్ ను మొదటి సారిగా నివేదించారు.1840 లో ఆఫ్రికాలో మెనంజైటీస్ యొక్క మొదటి వ్యాప్తి వలన పెద్ద సంఖ్యలో ప్రాణనష్టం జరిగింది. 1887 లో ఆస్ట్రియన్ బాక్టీరియాలజిస్ట్ అంటోన్ వైక్సల్ బామ్ మెనింగోకాకల్ బాక్టీరియాను వర్ణించారు.ఆతర్వాత మెనంజైటీస్ కోసం సెరెబ్రోస్పానియల్ ఫ్లూయిడ్ స్టడీ ( సి ఎస్ ఎఫ్ ) ప్రొఫైల్స్ పరిచయం జరిగినదని అన్నారు. మెనంజస్ అనేవి మెదడును వెన్నుపామును కప్పి ఉంచిన కణజాలపొరలు. ఈ కణజాలపొరలు మెదడు మరియు వెన్నుముక రక్షణకు భాధ్యత వహిస్తాయి. ఈ పొరలు చుట్టుపక్కల ద్రవం యొక్క సంక్రమణ పుర్రెలో మంట మరియు వాపుకు కారణమవుతుంది. ఈ రుగ్మతను సకాలంలో రోగనిర్ధారణ చేసి చికిత్స చేయలేదంటే అది ప్రాణాంతకమయ్యే ప్రమాదం ఉంది. స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, నెసేరియా మింగైటైడ్స్ వంటి బాక్టీరియా వల్ల గాని, ఇన్ఫ్లుయెంజా వైరస్, తట్టు వైరస్, హెచ్ఐవీ, మరియు ఎకో వైరస్ వంటి వైరస్ ల వల్లగాని, కాండిడా అల్బికాన్స్, క్రిప్టోకాకస్, న్యుఫార్మన్స్ మరియు హిస్టోప్లాస్మా వంటి ఫంగస్ ల వల్ల మెనంజైటీస్ వచ్చే అవకాశం ఉంది. దీని వలన తలనొప్పి, జ్వరం, మెడ బిగుసుకుపోవడం, చర్మం పై దద్దుర్లు, జ్ఞాపకశక్తి తగ్గడం, ఒక్కొక్కసారి ఫిట్స్ రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు. ఈ లక్షణాలతో ఎవరైనా మీవద్దకు వస్తే ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ గా ప్రధమ చికిత్స అందించి సంబంధిత వైద్య నిపుణుల వద్దకు సిఫారసు చేయాలని అన్నారు.



డాక్టర్ ఎన్ మహేష్‌ను సత్కరించిన వైద్యుల బృందం

మెనంజైటీస్ రుగ్మతకు ప్రారంభ దశలోనే రోగనిర్ధారణ చేసి చికిత్స అందించగలిగితే మెదడుకు కలిగే నష్టాన్ని, సంభవించగల మరణాన్ని నిరోధించవచ్చుఅని తెలిపారు. అనంతరం పీ.హెచ్.పీ నాయకులు డాక్టర్ ఎన్. మహేష్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిచ్ హాస్పిటల్ ప్రధాన చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ టి. రవికుమార్, రిచ్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ వి. భాస్కర్,డాక్టర్మరియ ఆయేషా, జిల్లా పి హెచ్ పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాస్,ఎం. శ్రీధర్ రావు, బి. శంకర్రావు, కె. రామరాగవయ్య, యు. మాలాద్రి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయపరమైన సమస్యలు పరిష్కరించండి

## మంతి నారాయణకు వినతిపతం.. మున్సిపల్ కార్మికులు

గూడూరు, అక్టోబర్ 5:

న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని మంత్రి నారాయణకు మున్సిపల్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదివారం గూడూరు వచ్చారు. అమృత్ పథకం కింద అభివృద్ధి పనులకు గాను, ఆయా నియోజకవర్గ శాసనసభ్యులు, మున్సిపల్ కమిషనర్లతో చర్చలు జరిపారు. అనంతరం ఏ.పీ.మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సి.ఐ.టి.యు) అనుబంధం గూడూరు పట్టణ మున్సిపల్ కార్మికులు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సమక్షంలో మంత్రి పొంగూరు నారాయణను కలిసి తమ సమస్యలు ఏకరువు పెట్టారు. 12వ పి. ఆర్.సి కమిటీ నియామకం మున్సిపల్ కార్మికులందరికీ జీతాలు పెంచాలి,మున్సిపల్ పారిశుధ్య,ఇంజనీరింగ్ కార్మికులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలి,చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి పని కల్పించాలి,




శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ సమక్షంలో మంతి నారాయణకు వినతిపత్రం అందిస్తున్న మున్సిపల్ కార్మికులు

వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలి, సమ్మె కాలపు జీతం చెల్లించాలి,గత ప్రభుత్వంలో జరిగిన సమ్మెలో భాగంగా ఒప్పుకున్న ఒప్పందాల జీవోలు ను ఇవ్వాలని,తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పై సమస్యలతో కూడిన వినతి పత్రం మంత్రి గకి మరియు గూడూరు శాసనసభ్యులకు అంద జేయడం జరిగింది. వారు స్పందిస్తూ పై విషయమై సీ.ఎం.దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ధారా కోటేశ్వరరావు,గూడూరు పట్టణ కార్యదర్శి భూలోక మురళి,గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సి.ఐ.టి.యు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి. రమణయ్య,అడపాల ప్రసాద్ ఏంబేటి చంద్రయ్య,ఎన్. వెంకటరమణ,బాలాజి,గిరి, వాసుదేవ్,తదితరులు పాల్గొన్నారు.

# గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

## ఆనాటి జ్ఞాపకాలను నెమరేసుకొన్న పూర్వ విద్యార్థులు ..

రొళ్ల, అక్టోబర్ 5:

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం2001-2002 సంలో పదో తరగతి చదువుకున్న ఆనాటి విద్యార్థులు ఆపూర్వకంగా కలుసుకొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు సమాజంలో ఉత్తమ పౌరులుగా తమ వృత్తిలో మంచి పేరు తెచ్చుకోవాలని తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవాలని అప్పుడే జన్మకు సార్థకత ఉంటుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవిందప్ప,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహదేవప్ప,గంగప్ప గోవిందరావు,శ్రీనివాస్ రెడ్డి రవి,కృష్ణారావు,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు.



గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

# నేడు మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య రాక

నెల్లూరు, అక్టోబర్ 5:

భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈనెల 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తేదీ మధ్యాహ్నం 12.40 గంటలకు హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జిఐ ) నుండి ఎయిర్ ఇండియా విమానము ద్వారా బయలుదేరి, మధ్యాహ్నం 1.55 గంటలకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అనంతరం, మధ్యాహ్నం 2.30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, సాయంత్రం 4.00 గంటలకు వెంకటాచలం మండలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్, నెల్లూరుకు చేరుకుంటారన్నారు. వెంకయ్య నాయుడు అక్టోబర్ 6, 7, 8 తేదీలలో స్వర్ణ భారత్ ట్రస్ట్, వెంకటాచలంలోనే బస చేయనున్నారు. అక్టోబర్ 08వ తేదీ సాయంత్రం 7 గంటలకు నెల్లూరులోని కస్తూరి దేవి గార్డెన్స్‌లో శ్రీ అల్లూరి ప్రసాద్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొననున్నారు.అక్టోబర్ 09వ తేదీ (గురువారం) ఉదయం 11.30 గంటలకు స్వర్ణ భారత్ ట్రస్ట్ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి, మధ్యాహ్నం 1 గంటకు తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుని, మధ్యాహ్నం 2.35 గంటలకు ఎయిర్ ఇండియా విమానం ద్వారా హైదరాబాద్ కు బయలుదేరివెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై శివ రాకేష్

# ద్విచక్ర వాహనాల తనిఖీ

## మనుబోలు ఎస్సై రాకేష్..

నెల్లూరు, అక్టోబర్ 5:

మనుబోలు కోదండరాంపురంలో ఆదివారం ద్విచక్ర వాహనాలను ఎస్ఐ శివ రాకేష్ తనిఖీ చేశారు. సందర్భంగా సరైన పత్రాలు ఉన్నాయా లేవా అని చెక్ చేశారు .సరైన పత్రాలు లేని వారికి జరిమానాలు విధించారు.వాహనాలకు ఇన్సూరెన్స్, పొల్యూషన్ వంటి పత్రాలు లేకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచించారు. ముఖ్యంగా అతివేగంగా వెళ్లే వాహన చోదకులను హెచ్చరించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించడం జరిగిందని మీడియాకు తెలిపారు. వాహన చోదకులు పోలీసు వారికి సహకరించాలని కోరారు.

# బంగారం చోరీ ముఠా పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డిఎస్పి గీతాకుమారి..

గూడూరు, అక్టోబర్ 5:

బంగారు ఆభరణాలు దోచుకు వెళ్లే ముఠాలు సంచరిస్తున్నాయని, గూడూరు సబ్ డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి గీతాకుమారి సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తుంటే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలన్నారు. విలువైన ఆభరణాలు మహిళలు వేసుకొని బయటకు వచ్చినపుడు తగిన జాగ్రత్తలు పాటించాలని గూడూరు డిఎస్పి గీతాకుమారి సూచించారు. పోలీసులు నిరంతరం అప్రమత్తంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించి సహకరించాలని కోరారు.



# నేడు కలెక్టరేట్‌లో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

## హిమాన్షు శుక్లా..

నెల్లూరు, అక్టోబర్ 5:

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.



అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ Meekosam.ap.gov.in ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్నుసంప్రదించవచ్చును.కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం,జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది.అర్జీదారులు ఈఅవకాశాన్నివినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.




# ఓటీటీలోకి రానున్న ఓజీ



సెప్టెంబర్25 న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లకు వచ్చి ప్రేక్షకులకు పూనకాలు తెప్పించిన పవన్ కల్యాణ్ చిత్రం ఓజీ సాహో వంటి హిట్ చిత్రం తర్వాత సుజీత్ ఆ సినిమాకు దర్శకత్వం వహించిడంతో ఈ సినిమాకు అంతకుమించి కూడా తక్కువ అనేలా హైప్ ఏర్పడింది. త్వరలో ఓటీటీలోకి రాబోతోంది. త్రిపుల్ ఆర్ , సరిపోదా శనివారం వంటి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్స్ తర్వాత డీవీవీ దానయ్య ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రియాంకా మోహన్, శ్రీయా రెడ్డి, ఇమ్రాన్ హస్మా, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శుభలేక సుధాకర్ వంటి నటులు కీలక పాత్రల్లో నటించారు. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతున్న ఈ మూవీ తాజాగా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్ చేసుకుంది. ఇందుకు సంబంధించిన న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది.జపాన్‌లో అక్కడి ప్రఖ్యాత యుద్ధ విద్యల్లో నేర్పు సంపాదించిన గంభీర తన వారందరినీ కోల్పోతాడు. దుండగుల నుంచి తప్పించుకునే క్రమంలో దాదా అనే వ్యక్తిని కాపాడి అతనితో పాటే ముంబయ్ చేరుకుంటాడు. ఆపై దాదా సారథ్యంలో గంభీర తనకున్న విద్య సాయంతో ముంబై మాఫియా అంతటిని తన చేతిలోకి తెచ్చుకుని దాదా ఎంత చెబితే అంత స్థాయికి అక్కడి వారిని తీసుకువ స్తాడు. ఈక్రమంలో సడన్‌గా ఓ రోజు దాదా పెద్ద కుమారుడు చనిపోవడం, ఆరోజు నుంచే గంభీర కూడా కనడబకుండా పోయి దూర ప్రాంతంలో చాలా ఏండ్లు రహస్యంగా జీవితం సాగిస్తుంటాడు. ఆ తర్వాత ఓమీ క్రమంగా ఆ మాఫియాను తన గుప్పిట్లోకి తెచ్చుకోవాలని చూస్తుంటాడు. ఈ నేపథ్యంలో గంభీర ఎందుకు రహస్యంగా జీవించాడు, దాదా పెద్ద కుమారుడిని ఎందుకు చంపాడు, ఇంతకు గంభీర బ్యాగ్రౌండ్ ఏంటి, తిరిగి వచ్చి ఓమీని ఎలా మట్టుబెట్టాడనేదే సింపుల్‌గా ఈ చిత్రం కథ. ప్రతి పది నిమిషాలకు ఓ ఎలివేషన్, యాక్షన్ సీన్లు, పవన్ కల్యాణ్ చరిష్మా సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టాయి.

# 80లోని స్టార్స్ అందరూ ఒకే చోట



స్టార్ హీరోలందరూ ఒక్కచోటకు చేరారు. 80వ దశకంలో వెండితెరపై సందడి చేసిన అగ్రనటులందరూ ఒకే చోట కలిసి ఎంతో ఘనంగా రీయూనియన్ పార్టీ చేసుకున్నారు. 80'%o% రీయూనియన్ అంటూ ప్రతి ఏడాది సెలబ్రిటీలందరూ ఒకేచోటకు చేరి సంతోషంగా గడుపుతారన్న విషయం తెలిసిందే! ఈ ఏడాది అక్టోబర్ 4న చెన్నైలో ఘనంగా గెట్ టు గెదర్ సెలబ్రేట్ చేసుకున్నారు. ఈసారి కోలీవుడ్ స్టార్ జంట రాజ్కుమార్ సేతుపతి- శ్రీప్రియ తమ ఇంట్లోనే ఈ పార్టీని ఏర్పాటు చేశారు.టాలీవుడ్ నుంచి చిరంజీవి , వెంకటేశ్, నరేశ్ ఈ పార్టీలో పాల్గొన్నారు. కోలీవుడ్, మాలీవుడ్, సాండల్ వుడ్, అలాగే బాలీవుడ్ నుంచి కూడా స్టార్స్ వచ్చారు. జాకీ ష్రాఫ్, మీనా, శరతకుమార్, నదియా, రాధ, సుహాసిని, రమ్యకృష్ణ, జయసుధ, సుమలత, ఖుష్బూ, లిస్సీ, శోభన, మేనక, సురేశ్, భాను చందర్, ప్రభు, రెహ్మాన్, రేవతి తదితరులు ఈ వేడుకలో సందడి చేశారు. దాదాపు 31 మంది నటీనటులు ఈ పార్టీలో పాల్గొన్నారు. ఈసారి చిరుత థీమ్ ప్లాన్ చేశారు. అందరూ చీతా ప్రింట్స్ ఉన్న డ్రెస్సులోనే మెరిశారు. 80లో స్టార్స్ రీయూనియన్కు సంబంధించిన ఫోటోలను మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియాలో షేర్ చేశారు. 80'%o% స్నేహితులతో ప్రతి రీయూనియన్ మధుర జ్ఞాపకాల వీధిలో ఒక నడకలా ఉంటుంది. నవ్వులు, ఆప్యాయత, పాత జ్ఞాపకాలు తలుచుకుంటూ ఆనందం, ప్రేమతో గడుస్తుంది. ఎన్ని సార్లు కలిసినా, ప్రతి సారి కొత్తగా, మొదటిసారి కలిసినట్టే సంతోషంగా అనిపిస్తుంది అన్నారు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్గా మారాయి.

అప్పుడు మొదలైంది

స్టార్స్ రీయూనియన్ 2009లో ప్రారంభమైంది. లిస్సీ, సుహాసిని తొలిసారి ఈ పార్టీ ఏర్పాటు చేశారు. 2019లో మెగాస్టార్ చిరంజీవి తన నివాసంలో 10వ రీయూనియన్ పార్టీ నిర్వహించారు. 2022లో చివరిసారి గెట్ టు గెదర్ జరిగింది. అప్పుడు బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్, నటి పూనమ్ ధిల్లాన్ పార్టీ హోస్ట్ చేశారు. 2023లో రీయూనియన్ జరగలేదు. 2024లో చెన్నైలో వరదల కారణంగా పార్టీ వాయిదా వేశారు. ఇన్నాళ్లకు మళ్లీ పార్టీ చేసుకుని ఎంజాయ్ చేశారు. పార్టీలో సరదా ఆటలు, పాటలు, డ్యాన్సులు ఉండనే ఉంటాయి. ఇలా ప్రతి ఏడాది జరగే ఈ స్నేహం, ఐక్యత, భిన్నత్వంలో ఏకత్వం విలువలకు ప్రతీకగా నిలుస్తోంది.

# పాన్ ఇండియా ప్రేక్షకులకు దగ్గరైన రుక్మిణి

కాంతార చాప్టర్-1 విడుదల తర్వాత రుక్మిణీ వసంత్పేరు పాన్ ఇండియా రేంజ్లో ట్రెండ్ అవుతుంది. అందుకు ప్రధాన కారణం ఆమె అందంగా ఉండటమే కాకుండా తన నటన, అభినయంతో ప్రేక్షకులను మెప్పించింది. ఏకంగా శాండల్వుడ్లో స్టార్ హీరోయిన్గా ముద్ర వేసింది. కాంతార సినిమా చూసిన వాళ్లు అందరూ ఆమెనే నేషనల్ క్రష్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. పుష్ప సినిమా తర్వతా రష్మిక మందన్నకు దక్కిన గుర్తింపే రుక్మిణీకి దక్కుతుంది. ఆపై వీరిద్దరూ కూడా కన్నడ నుంచే రావడం విశేషం. తనను నేషనల్ క్రష్ అని పిలువడంపై రుక్మిణీ వసంత్ రియాక్ట్ అయింది.ఇటీవల శివకార్తికేయన్ సరసన 'మదరాసీ'లో మెప్పించిన రుక్మిణీ.. 'కాంతార చాప్టర్-1'తో పాన్ ఇండియా ప్రేక్షకులకు దగ్గరైంది. ప్రస్తుతం తన చేతిలో యశ్ టాక్సిక్, ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ సినిమాలు ఉన్నాయి. ఈ రెండు కూడా పాన్ ఇండియా రేంజ్ సినిమాలే.. ఇందులో ఆమె పాత్ర కూడా బలంగా ఉండబోతుందని తెలుస్తోంది.ఇటీవల శివకార్తికేయన్ సరసన 'మదరాసీ'లో మెప్పించిన రుక్మిణీ.. 'కాంతార చాప్టర్-1'తో పాన్ ఇండియా ప్రేక్షకులకు దగ్గరైంది. ప్రస్తుతం తన చేతిలో యశ్ టాక్సిక్, ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ సినిమాలు ఉన్నాయి. ఈ రెండు కూడా పాన్ ఇండియా రేంజ్ సినిమాలే.. ఇందులో ఆమె పాత్ర కూడా బలంగా ఉండబోతుందని తెలుస్తోంది.



# థియేటర్లో పింజూర్లి



తాజాగా 'కాంతార చాప్టర్ 1' సినిమా స్క్రీనింగ్ సందర్భంగా తమిళనాడులోని దిండిగల్ లో అద్భుత దృశ్యం చోటుచేసుకుంది.సినిమా ముగిసిన వెంటనే ప్రేక్షకులు థియేటర్ నుంచి బయటకు వస్తుండగా, ఓ యువ అభిమాని 'పింజూర్లి' వేష ధారణలో వచ్చి థియేటర్ అంతా కలియ తిరిగి ప్రేక్షకులను ఆశ్యర్య పరిచాడు. ముఖంపై ఎర్రటి పూత, తలపై కిరీటం, చేతిలో కత్తి, సంప్రదాయ వేషధారణతో పూర్తిగా అచ్చం సినిమాలో చూపించిన తరహాలో ఉండటంతో ఆ క్షణం థియేటర్ లో హంగామా నెలకొంది. అయితే.. అందరూ ఆ యువకుడి చుట్టూ చేరి ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ మెరిసి పోయారు. ఇదిలాఉంటే.. ఆ వ్యక్తి రిషబ్ శెట్టి టీమ్ నుంచి వచ్చాడేమోనని కొందరు ప్రేక్షకులు అనుమానించారు. కానీ అతను సాధారణ అభిమాని అని కాంతార సినిమాపై అభిమానం, మోజుతో అలా ఈ ప్రత్యేక వేషం వేసుకున్నాడని తెలిసి అంతా షాకయ్యారు. ఈ వీడియో కాస్త నెట్టింట్లోకి రావడం, వైరల్ కావడం చకచకా జరిగిపోయాయి. ఆ వీడియో చూసిన వారు చాలా మంది "ఇది కేవలం సినిమా కాదు, సంస్కృతి!" అంటూ కామెంట్లు

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.